ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

## స్టేట్ విజన్
STATE VISION

మంగళవారం 2-9-2025 పేజీలు : 12

## కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్..?



-జిల్లా అధికారుల పర్యవేక్షణ వైఫల్యంతో ఇష్టానుసారంగా గుడ్లను సరఫరా చేస్తున్న సంబంధిత గుత్తేదారు ఏజెన్సీ

-నెలకు సరిపడా కోడిగుడ్లను ఒకేసారి అంగన్వాడి సెంటర్లకు సరఫరా చేస్తున్న వైనం దీని మూలంగా నగానికి పైగా చెడిపోతున్న గుడ్లతో పాటు సైజులో వ్యత్యాసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించినప్పటికి నిర్వీర్యమతున్న పథకం

18 పేజీలో...

## సహాయక.. మరమ్మతు
# పనులు వేగవంతం చేయండి

- వర్షాలు, వరదలతో నష్టాలపై సమగ్ర వివరాలతో రెండు రోజుల్లో నివేదిక సమర్పించాలి
- సమగ్ర నివేదికతో ఢిల్లీకి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బృందం
- మృతుల కుటుంబాలకు, పశువులు కోల్పోయిన వారికి తక్షణమే పరిహారం విడుదల
- తీవ్రంగా నష్టపోయిన జిల్లాల కలెక్టర్లకు తక్షణ ఉపశమనం కింద రూ.10 కోట్లు
- గతేడాది వరద పరిహారం.. ఇతర వివరాలపై ఆరా
- విపత్తుల సమయంలో కలెక్టర్లు, ఎస్పీలు తక్షణమే రంగంలోకి దిగాలి
- వరదలపై సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి
- నీటి వినియోగదారుల సంఘాల పునరుద్ధరణపై నివేదికకు ఆదేశం...




10 లో...

ఇటీవల భారీ వర్షాలు, వరదలతో దెబ్బతిన్న రోడ్లు, భవనాలు, చెరువులు, కుంటలకు మరమ్మతులు చేపట్టడంతో పాటు విద్యుత్ సబ్ స్టేషన్ల పునర్నిర్మాణం పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్ర విపత్తు ఉపశమన నిధులు (ఎస్డీఆర్ఎఫ్) నిధులున్నా నిబంధనల ప్రకారం వాటిని వ్యయం చేయడంలో అలసత్వం చూపడంపై ముఖ్యమంత్రి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతేడాది ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో వర్షాలతో తీవ్ర నష్టం వాటిల్లినా కేంద్రం నుంచి సరైన సహాయం అందకపోవడంపై ముఖ్యమంత్రి ఆరా తీశారు.

భారీ వర్షాలు, వరదలతో వాటిల్లిన నష్టాలపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సచివాలయంలో సోమవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు.

వరదలతో రాష్ట్రవ్యాప్తంగా 257 చెరువులు, కుంటలకు గండి పడిందని అధికారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యమంత్రి స్పందిస్తూ చిన్న నీటి పారుదల విభాగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని, ఆర్ఆర్ఆర్, ప్రధానమంత్రి క్రిషి సంచాయ్ యోజన, ఇతర కేంద్ర ప్రాయోజిత పథకాలను వినియోగించుకొని చిన్న నీటి వనరులకు మరమ్మతులు, పునరుద్ధరణ పనులు చేపట్టాలని సీఎం సూచించారు. గతంలో నీటి వినియోగదారుల సంఘాల ఆధ్వర్యంలో చెరువులు, కుంటలు,

## వరద సహాయక చర్యలను అధికారులు పకడ్బందీగా అందించాలి -సీఎం రేవంత్ రెడ్డి



- వరద నష్టం పై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి...
- సెప్టెంబర్ నెలాఖరు లోపు డిజాస్టర్ ఫండ్ యూసి సమర్పించాలి..
- 24x7 అత్యవసర సిబ్బంది అందుబాటులో ఉండాలి..
- భారీ వర్షాలు , వరద సహాయం పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం...

16 లో...

## బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు పట్ల కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

కంది శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సేవాభవన్ నుండి ర్యాలీ
కాంగ్రెస్ ప్రముఖుల ఫ్లెక్సీలకు పాలాభిషేకం
ఇది చారిత్రాత్మక నిర్ణయమన్న కంది శ్రీనివాస రెడ్డి
బీసీలకు తగిన సత్కారమని వెల్లడి

17 పేజీలో...

## ప్రజా సమస్యలపై శాశ్వత పరిష్కారం చూపాలి

ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలి
పోలీసు ముఖ్య కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల రోజు నిర్వహణ.
జిల్లా నలుమూలల నుండి 23 ఫిర్యాదులు నేరుగా జిల్లా ఎస్పీ కి సమర్పించిన ఫిర్యాదుదారులు.
ఫోన్ ద్వారా సంబంధిత అధికారులకు ప్రజా సమస్యలపై ఆదేశాలు జారి.
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

17 పేజీలో...

## తెలంగాణ లో బిఆర్ఎస్ పార్టీ లేకుండా చేయడానికి కాంగ్రెస్ కుట్ర

కాళేశ్వరం పై సిబిఐ కి అప్పగించడంతో బిజెపి కాంగ్రెస్ ఒకటైనారు
నేడు శాంతియుతంగా ఆందోళన
బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్

18 పేజీలో...

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై నిషేధాజ్ఞలు కొనసాగింపు....

- అనుమతి లేని డ్రోన్,డిజె సౌండ్స్ పై చర్యలు...
- రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు.
- పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా



5 లో...

## జగద్గిరిగుట్టలో
# బైక్ దొంగల గ్యాంగ్ అరెస్ట్

22 బైకులు స్వాధీనం - రూ. 42 లక్షల విలువైన ఆస్తి రికవరీ



14 లో...

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు మెరుగైన వైద్య సేవలందిస్తుంది: ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



13 పేజీలో...

## ఘనంగా గణేష్ నిమజ్జన వేడుకలు....



నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి,సెప్టెంబర్01(విజన్ ఆంధ్ర) : నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలంలోని చలకుర్తి గ్రామంలో యువశక్తి యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రుల సందర్భంగా లడ్డుకు రికార్డు ధర పలికిందన్నారు. గ్రామానికి చెందిన లడ్డు ను సల్ల.అంజి రెడ్డి రూ. 66116లకు, కలశం గగ్గనపల్లి సత్యనారాయణ రెడ్డి రూ.42116 లకు,పంచ.-కల్లూరు రంగారెడ్డి రూ. 19116 లకు,శాలువా: సల్ల ముత్యపు రెడ్డి రూ.12116 లకు,మణిమాల : సల్ల తిరుమల్ రెడ్డి రూ.23116 లకు,హుండీ: జేజాల సైదయ్య బాబు రూ.15116 లకు పాట పాడి దక్కించుకున్నారు.అనంతరం శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామస్తులను ఘనంగా సత్కరించి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సల్లా హనుమంత రెడ్డి, గగనపల్లి శివారెడ్డి, సల్ల వెంకట్ రెడ్డి, పెద్దిరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, సంతోష్ రెడ్డి, నర్సిరెడ్డి, రవీందర్ రెడ్డి, సందీప్ రెడ్డి, జానారెడ్డి, ఆకాష్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, పూజారి మురళి అయ్యగారు, గ్రామస్తులు యువతులు యువకులు పాల్గొన్నారు.

## యూరియా కొరకు రైతుల రాస్తారోకో



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 1 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండల కేంద్రమైన సిద్దిపేట రోడ్ లో యూరియా సరఫరా చేయడం లేదని ప్రభుత్వం స్పందించి వెంటనే యూరియా రైతులకు అందించాలని గ్రోమోర్ దుకాణం ఎదుట రైతులు సిద్దిపేట రోడ్ ప్రధాన రహదారిలో రాస్తారోకో నిర్వహించారు. దీంతో ప్రధాన రహదారిలో వాహనాలు ఎక్కడికి ఎక్కడ నిలిచిపోయాయి.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ నెల రోజుల నుండి యూరియా కొరకు తిరుగుతున్నామని ప్రభుత్వం సరిపడే యూరియా ఇవ్వడం లేదని వెంటనే యూరియా అందించాలని రైతులు డిమాండ్ చేశారు. వ్యవసాయ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఇచ్చిన వారికే మళ్ళీ యూరియా ఇస్తున్నారని ఇప్పటివరకు కొంతమంది రైతులకు యూరియా అందడం లేదని ఆరోపించారు. హుస్నాబాద్ వ్యవసాయ అధికారి వేల్పుల పూజ,ఎస్సై లక్ష్మారెడ్డి రైతులతో మాట్లాడి సాయంత్రం యూరియా వస్తుందని మంగళవారం నిండి యూరియా సరఫరా చేస్తామని రైతులు రాస్తారోకో విరమింప చేయాలన్నారు. రైతులకు నచ్చ చెప్పడంతో రైతులు రాస్తారోకో విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ బిజెపి నాయకుడు గొల్లపల్లి వీరాచారి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సరస్వతి పూజ నిర్వాహణ..

### ముఖ్య అతిథులుగా ఖమ్మం 55వ డివిజన్ కార్పొరేటర్ శ్రావణి సుధాకర్..



ఇల్లందు,సెప్టెంబర్1 (విజన్ ఆంధ్ర) వినాయక చవితి నవరాత్రుల సందర్భంగాఈ ఆదివారం నాడు ఖమ్మం పట్టణంలో 55వ డివిజన్,బ్యాంక్ కాలని. సిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణపతి మండపం దగ్గర స్మార్ట్ కిడ్జ్ పాఠశాల వారు సరస్వతీ పూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిపించడం జరిగింది. పూజా కార్యక్రమంలో పిల్లలు అందరూ పాల్గొని పూజా కార్యక్రమం ఘనంగా చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి పెద్దలు స్థానిక కార్పొరేటర్ మోతారపు శ్రావణి-సుధాకర్ ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు క్రిష్ణ, చైతన్య, డివిజన్ పెద్దలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటాం

### - బిసి సంఘం నాయకులు

కారేపల్లి,సెప్టెంబర్ 1 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని బీసీ సంఘం నాయకులు అన్నారు. సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లిలో గల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రాంగణంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి సింగరేణి మండల బీసీ సెల్ అధ్యక్షులు బోళ్ళ రమేష్ ఆధ్వర్యంలో బీసీ సంఘం నాయకులు ఘనంగా పాలాభిషేకం నిర్వహించి,స్వీట్లు పంచుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నటువంటి బీసీ రిజర్వేషన్ల ప్రక్రియను గత ఏ ప్రభుత్వం చేపట్టలేదు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం అసెంబ్లీలో బీసీ బిల్లు పెట్టి 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదింపజేసిన ఘనత రేవంత్ రెడ్డి అని ఎన్నికల సమయంలో బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం మాట నిలబెట్టుకున్న ఘనత రేవంత్ రెడ్డి సర్కార్దని కొని ఆడారు.ఇన్ని రోజులు బీసీల ఓట్లతో గెలిచిన ఏ నాయకుడు బీసీల గురించి పట్టించుకోలేదని,నేడు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు సమాజంలో మంచి గుర్తింపు తెచ్చినందుకు రాష్ట్రంలో ఉన్న బీసీలందరూ రుణపడి ఉంటారని వారు పేర్కొన్నారు.రాబోయే ఎన్నికల్లో బీసీలందరూ ఐక్యంగా




ఉండి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని వారు కోరారు.దేశంలో ఏ రాష్ట్రంలో కూడా బీసీ గణన చేయలేదనీ, తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ధైర్యంగా ఒక్క అడుగు ముందుకేసి బిసి కులగనన చేశారని, కేంద్రంలోఅధికారంలో గల బిజెపి పార్టీ కులగననకు ఎన్ని అడ్డంకులు ఏర్పరిచిన వారి అడ్డంకులను ఎదిరించి రాష్ట్రంలో కులఘనన నిర్వహించి 42 శాతం బీసీలకు కేటాయించడం మనందరికీ ఆనందదాయకమని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో పగడాల మంజుల,ఇమ్మడి తిరుపతిరావు,పెద్ద బోయిన ఉమాశంకర్,అడ్డగోడ ఐలయ్య,పోలగాని శ్రీనివాన్,ముత్యాల సురేష్, గమిడి నరసింహారావు,అడప పుల్లారావు,కదారి ఉపేందర్,అనీఫ్,ఎండి యాకుబ్ పాషా,ఎస్ కే పాష, పిట్టల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 1: సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం కన్నారం గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుదు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మండలవిద్యాధికారి గుగులోతు రంగా ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల బృందం హాజరయ్యారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాట్లాడుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదినం పురస్కరించుకొని మోడీ కానుకగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేశారు.ప్రభుత్వ పాఠశాల యొక్క విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా ఉపయోగపడుతూ రానున్న రోజులలో ప్రభుత్వ పాఠశాలలను కాపాడడానికి ఎంతో ఉపయోగపడుతూ చదువు అనేది ప్రతి ఒక్కరి హక్కుగా మారి వారికి ఎంతో కొంత సహాయం చేయాలని ఉద్దేశంతో బండి సంజయ్ ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. రానున్న రోజులలో తొమ్మిదో తరగతి ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు కూడా ఇలానే పంపిణీ కార్యక్రమం జరుగుతుందని, అలాగే ప్రైమరీ స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు మోడీ కానుకగా అలాగే ప్రభుత్వ



పాఠశాలల విద్యార్థులకు సూచించేది ఒకటే ఏందంటే ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ మెరుగైన విద్యను అందించే ఉపాధ్యాయులు ఉన్నారు కావున ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను పంపించే బాధ్యత ప్రతి తల్లిదండ్రుల పైన ఉన్నదన్నారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ జనగామ వేణుగోపాలరావు మండల అధ్యక్షుడు రామంచ మహేందర్ రెడ్డి, నాయకులు చెరుకు సంపత్ మడక రవికుమార్,నూనావత్ మోహన్ నాయక్,గుగులోత్ తిరుపతి నాయక్, మాలోత్ రాజు కుమార్,తిరుపతి, వేముల ప్రసాద్ ఆవుల కుమార్ దండబోయిన సురేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పై సిబిఐ విచారణ రాజకీయ కక్షే

### మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్

తుంగతుర్తి సెప్టెంబర్ 1 ( విజన్ ఆంధ్ర )లంగాణ జాతిపిత, రాష్ట్ర సాధనలో ప్రాణాల పణంగా పెట్టిన ప్రభంజన నాయకుడు కేసీఆర్పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కక్షపూరిత ధోరణి ప్రదర్శిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ తీవ్రంగా విమర్శించారు ఆయన తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహానికి జలాభిషేకం చేసి పార్టీ కార్యకర్తలతో కలిసి ప్రధాన రహదారిపై కూర్చుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ 10 సంవత్సరాలు ఎవరూ ఊహించని రీతిలో తెలంగాణను అభివృద్ధి చేశారని అలాంటి నాయకుడిపై కాళేశ్వరం పేరుతో సిబిఐ విచారణ అనడం అనేది రైతులకే అవమానం చేసినట్టే అన్నారు.అసెంబ్లీలో హరీష్ రావు సమాధానం చెబుతున్నా పట్టించుకోకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేపదే కాళేశ్వరం పేరు ప్రస్తావిస్తూ కక్షసాధింపు వైఖరి ప్రదర్శిస్తున్నారని విమర్శించారు తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా రావడం మన దౌర్భాగ్యం అని వ్యాఖ్యానించారు.

నన్ను జైలులో పెట్టారు. నేను కూడా వారిని జైలులో పెట్టాలనే ఉద్దేశంతో బీజేపీతో కుమ్మక్కై చంద్రబాబు డైరెక్షన్లో కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నారన్నారు రైతులకు, ప్రజలకు మేలు చేసే పనులు



జరిగిందని చెప్పడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని గాదరి కిషోర్ అన్నారు. ప్రజలు రాబోయే రోజుల్లో తప్పకుండా సీఎం రేవంత్ రెడ్డికి గట్టి బుద్ధి చెబుతారని ఆయన స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు యుగంధర్ రావు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య బిఆర్ఎస్ నాయకులు గుండ గాని రాములు గౌడ్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వేములవాడలో మహా గర్జన సన్నాహక సదస్సు





## ముఖ్యఅతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ

వేములవాడ ఆర్ సి సెప్టెంబర్ 1 (విజన్ ఆంధ్ర) వేములవాడ పట్టణంలోని భీమేశ్వర గార్డెన్ లో మహా గర్జన సన్నాహక సదస్సు జరిగింది. సడిమెల శోభా రాణి వికలాంగుల హక్కుల పోరాట కమిటీ జిల్లా కన్వీనర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక సదస్సుకు ముఖ్య అతిథులుగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పాల్గొని వికలాంగులకు పెన్షన్ 6000, వృద్ధులకు, వితంతులకు, ఒంటరి మహిళలు, నేత, గీత, బీడీ కార్మికులకు, డయాలసిస్ రోగులకు పెన్షన్ 4000 ఇవ్వాలని కండరాల క్షీణత కలిగినవారికి 15 వేల పెన్షన్ ఇవ్వాలని గతంలో కోరానని అన్నారు. శాసనసభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తప్పకుండా పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న పెన్షన్లు పెంచకుండా నేటికి 40 లక్షల పెన్షన్ దారులను మోసం చేస్తున్నారని, ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి మాట తప్పుతున్న కాంగ్రెస్ పార్టీని నిందించవలసిన ప్రతిపక్ష నేత కేసిఆర్ మౌనంగా ఉంటున్నాడంటే దొరకు పెన్షన్ దారుల సమస్యలు అక్కర్లేదన్నట్టు ఫామ్ హౌస్ లో ఉంటు కెసిఆర్ దొంగ వ్యవహారాన్ని 40 లక్షల పెన్షన్ దారులు గమనిస్తున్నారని అన్నారు. హైదరాబాదులో నిర్వహించే మహా గర్జన సభలో వేములవాడ నియోజకవర్గం నుండి పెన్షన్ దారులందరూ పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వాన్ని నిలదీసి మరి ఇచ్చిన మాటను నిలబెట్టుకునే విధంగా మహా గర్జన సభను విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పుట్ట రవి మాదిగ, ఖానాపురం లక్ష్మణ్ మాదిగ, గుండ తామస్ మాదిగ, ఆవునూరి ప్రభాకర్ మాదిగ, ఎనుగందుల బిక్షపతి మాదిగ, జింక శ్రీధర్ మాదిగ, సామర్ల ప్రతాప్ మాదిగ,సాహిత్య, దేవరాములు, దెయ్యాల నారాయణ మాదిగ, మరియు వికలాంగులు, వృద్ధాప్యులు, వితంతులు, బీడీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రెసిడెన్షియల్ పాఠశాలలో వాటర్ ప్లాంట్ ప్రారంభం



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 1: సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలోని రెసిడెన్షియల్ పాఠశాలలో బాల వికాస సంస్థ ఆధ్వర్యంలో నూతనముగా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు.దీనికి ముఖ్య అతిథిగా సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి హాజరై వాటర్ ప్లాంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చేయడం లింగమూర్తి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు వాటర్ ప్లాంట్ ప్రారంభించడం చాలా సంతోషకరమని,పాఠశాలలో ఎలాంటి అవసరాలు ఉన్న ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కోహెడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ భీమ్ రెడ్డి తిరుపతి రెడ్డి , కోహెడ మండల అధ్యక్షులు మంద ధర్మయ్య, కాంగ్రెస్ నాయకులు చిత్తారి రవీందర్,మాజి ప్రజా ప్రతినిధులు బాలవికాస సభ్యులు పాఠశాల సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు పథకాలు అమలు చేయాలి..

## భవన నిర్మాణ కార్మిక సంఘం(ఐఎఫ్టియు)రాష్ట్ర అధ్యక్షురాలు జి.అనురాధ..




ఇల్లందు, సెప్టెంబర్ 1 (విజన్ ఆంధ్ర) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందుభవన నిర్మాణ కార్మికులకు ఏర్పాటుచేసిన సంక్షేమ బోర్డు పథకాలను ప్రభుత్వాలు సక్రమంగా అమలు చేయాలని తెలంగాణ ప్రగతిశీల భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంఘం(ఐఎఫ్టియు) రాష్ట్ర అధ్యక్షురాలు జి.అనురాధ డిమాండ్ చేశారు.సోమవారం ఇల్లెందు గోవింద్ సెంటర్లో గల పెన్షనర్ల భవనంలో ఏర్పాటుచేసిన భవన నిర్మాణ కార్మికుల మండల సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభోపన్యాసం చేశారు.సంక్షేమ బోర్డు నిధులను ప్రభుత్వాలు ఇతర పథకాలకు దారిమల్లిస్తూ భవన నిర్మాణ కార్మికులకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు.

సంక్షేమ బోర్డు పథకాల అమలులో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని విమర్శించారు.భవన నిర్మాణకార్మికులుప్రమాదవశాత్తు మరణిస్తే 10లక్షలు,సహజ మరణానికి, అంగవైకల్యానికి 5 లక్షలు,ప్రసూతికి, వివాహానికి లక్ష రూపాయలు,దహన సంస్కారాలకు లక్ష రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.సంక్షేమ బోర్డు పథకాలను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించకుండా అన్ని కార్మిక సంఘాల ప్రతినిధులతో అడ్వైజర్ కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఇండ్లు లేని కార్మికులందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రగతిశీల భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంఘం మండల నాయకులు బొర్ర రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కొక్కు సారంగపాణి,జె.సీతా రామయ్య,జిల్లా సహాయ కార్యదర్శి ఎండి.రాసుద్దీన్, తెలంగాణ ప్రగతిశీల ఆటో%డ%మోటార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తోడేటి నాగేశ్వరరావు,ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు కొండపల్లి శ్రీనివాస్,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రావూరి ఉపేందర్ రావు పాల్గొని ప్రసంగించారు.ఈకార్యక్రమంలో భూక్యాత్ బాల,సక్రాం, బొమ్మలబోయిన వెంకన్న,ఊకే అబ్బయ్య,మూగల రమేష్,గగులోత్ సురేందర్,సందూరి రామాచారి తదితరులు పాల్గొన్నారు.

# కోతల్గాం స్వయంభు గణపతిని దర్శించుకున్న

## -యువ నాయకుడు బాజీరావ్



భైంసా,సెప్టెంబర్ 01(విజన్ ఆంధ్ర): మండలంలోని కోతల్గాం గ్రామంలో కొలువైన స్వయంభు గణపతి ఆలయాన్ని సోమవారం భైంసా యువ నాయకుడు బాజీరావ్ పటేల్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు,ఆయనకు గ్రామ విడిసి కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు,ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు బాజీరావ్‌ను శాలువాతో సత్కరించారు, అనంతరం ఆలయ అభివృద్ధి, గ్రామ సమస్యలపై ఆయనతో చర్చించారు,ఈ కార్యక్రమంలో రమేష్ గౌడ్,చందు రెడ్డి, తిరుపతి,ఆనందరావు పటేల్, రాజన్న,సట్ల భూమేష్,ఆమేడ గజ్జన్న,శంకర్,రతన్ తోపాటు బిజెపి మండల నాయకులు సట్ల సాయి, అశోక్ బందారి, రాజేశ్వర్,రమేష్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మ గౌరవ సభకు తరలి వెళ్లిన ఉద్యోగ ఉపాధ్యాయులు




ముత్తారం,సెప్టెంబర్ 01(విజన్ ఆంధ్ర) తెలంగాణ సిపిఎస్ ఉద్యోగుల సంఘం,సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాదులో నిర్వహిస్తున్న ఆత్మ గౌరవ సభకు పెద్దపల్లి జిల్లా నుండి జిల్లా అధ్యక్షులు మారేపల్లి నాగరాజు ఆధ్వర్యంలో జిల్లాలోని ఉద్యోగ ఉపాధ్యాయులు వందలాదిగా తరలి వెళ్లారు. సిపిఎస్ రద్దు చేయడమే ఏకైక లక్ష్యంగా నిర్వహిస్తున్నటువంటి సభకు జిల్లాలోని ఉద్యోగ ఉపాధ్యాయులు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వంతడుపుల రఘు మాట్లాడుతూ 1980 రివైజ్డ్ పెన్షన్స్ రూల్స్ ప్రకారం ప్రతి ఒక్క ఉద్యోగ ఉపాధ్యాయుడు మూడు దశాబ్దాలకు పైగా ప్రభుత్వానికి సేవలు చేసినందుకుగాను పదవి విరమణ అనంతరం ఉద్యోగుల భద్రత పూర్తిగా ప్రభుత్వాల బాధ్యత,కానీ దానికి వ్యతిరేకంగా సెప్టెంబర్ ఒకటి 2004న తీసుకొచ్చినటువంటి కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం అనే మహమ్మారి ని రద్దుచేసి పాత పెన్షన్ స్కీం పునరుద్ధరించాలని,కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆత్మగౌరవ సభ నిర్వహిస్తున్నామని తెలియజేశారు.సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ ను పునరుద్ధరణ చేసే వరకు తాము ఉద్యమాలు చేస్తూనే ఉంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు లింగం శ్రీనివాస్, మారంలింగారెడ్డి,మొగురం సుధాకర్,దొంతుల కుమార్, టి.జి.ఆర్.ఎస్.ఏ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రకాష్,మూల శ్రీనివాస్,శ్రీనివాస్, రెడ్డి,శ్యామ్,సురేష్,సంపత్,రాజి రెడ్డి, శేఖర్,పరుశు రాం,రామయ్య,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అమాయకుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న జల్సా రాయుళ్లు

నల్లబెల్లి, సెప్టెంబర్ 1( విజన్ ఆంధ్ర) : ఓ గ్రామంలో గ్రామ పంచాయతీ సిబ్బంది గా పనిచేస్తున్న అతని కుమారుడు ఓ కంపెనీలో ఇన్సూరెన్స్ ఏజెంట్ గా చేరి

ఆ గ్రామంలో మొదలుకొని రెండు తెలుగు రాష్ట్రాలకు విస్తరింపజేసి వివిధ గ్రామాలలో ఏజెంట్లను ఏర్పరచుకొని అమాయకులైన పేదవారిని, అనారోగ్యంగా ఉన్నవారిని తమ ఆధీనంలోకి తెచ్చుకొని తమదైన శైలిలో మార్చుకొని అమాయకుల ప్రాణాలతో చెలగాటమాడుతూ, పాలేరుగా పనిచేస్తున్న వాళ్లను ఏజెంట్లుగా నియమించుకొని వారికి నెల నెల జీతాలు ఇస్తూ, శ్రీకాంతుడు కాదు శ్రీమంతుడు ల ఖరీదైన కార్లలో తిరుగుతూ, బ్యాంకులలో, ఆధార్ సెంటర్లలో ఏజెంట్లను నియమించుకొని అధికారులతో ఎలాంటి సమస్య ఎదురైనా కూడా డబ్బులు ఎరవేస్తూ, మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరు అన్న ధైర్యం. వరంగల్ హనంకొండలో గెస్ట్ హౌస్ ఏర్పరచుకొని చేసే జల్సాలు,పాలెర్ల పెత్తనం,రోడ్డు మధ్యలో ఇల్లు మరుసటి రోజు పేజీలో

మరుసటి రోజు పేజీలో

# మహాదేవపూర్ మండల సమస్యాల గురించి తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం



మహాదేవపూర్, సెప్టెంబర్ 01 (విజన్ ఆంధ్ర) :జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో బీజేపీ మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్ అధ్యక్షతన మహాదేవపూర్ మండల సమస్యాల గురించి మహాదేవపూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది,అనంతరం మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్ మాట్లాడుతూ మహాదేవపూర్ మండల ప్రభుత్వ సామాజిక హాస్పిటల్ ను 30పడకల నుండి 50పడకలకు పెంచాలి, అన్నారం బ్యాక్ వాటర్ కారణంగా పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్ట పరిహారం చెల్లించి, మళ్ళీ ఇలాంటి పరిస్థితి రాకుండా శాశ్వత పరిష్కారం చూపాలి, మహాదేవపూర్ మండల కేంద్రంలో మోడల్ స్కూల్ ఏర్పాటు చెయ్యాలి, మహాదేవపూర్ మండల కేంద్రంలోని బస్సు స్టాండ్ నుండి చౌరస్తా వరకు రోడ్ వెడల్పు చేసి సెంటర్ లైటింగ్ సిస్టమ్ ఏర్పాటు చెయ్యాలి, బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేసి వెంటనే ఎన్నికలు నిర్వహించాలి, అభివృద్ధి దూరమవుతున్న గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించాలి, యూరియా కొరత ఇబ్బంది పడుతున్నారు రైతులకు వెంటనే యూరియా నిలువలను అందుబాటులోకి తీసుకురావాలి, కొత్త పింఛన్ల విషయం ప్రభుత్వం నిర్లక్ష్యం వైఖరి వీడి వెంటనే కొత్త పింఛన్ అమలు చేయాలి, కౌలు రైతుకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం తమ మాట నిలబెట్టుకోవాలి, రాష్ట్రంలోని ప్రతి మహిళకు నెలకి 2500రూపాయల మహాలక్ష్మి పథకం వెంటనే అమలు చేయాలి. వికలాంగులకు 6000మరియు వృద్యాప్య, ఒంటరి మహిళలకు 4000రూపాయలు ఫించన్ వెంటనే అమలు చెయ్యాలి, ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కేవలం మండలంలోని ఒక పైలట్ గ్రామమే కాకుండా అన్ని గ్రామాల్లో ఈ పథకం అమలు చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం చిత్త శుద్ధితో, వెంటనే స్పందించి మా డిమాండ్లను నెరవేర్చాలని కోరడం జరిగింది, ఈకార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ నెంబర్ ఆకుల శ్రీధర్, మాజీ మండల అధ్యక్షులు, సిరిపురం శ్రీమన్నారాయణ,ఉపాధ్యక్షులు అంకరి రాజేందర్, మండల కార్యదర్శులు:గుజ్జుల శంకర్, లింగంపల్లి వంశిధర్ రావు, బల్ల శ్రావణ్ కుమార్,కోశాధికారి ఉదారి పూర్ణచందర్,కార్యదర్శి బంధుగుల సంతోష్, కిసానమోర్చా మండల అధ్యక్షులు ఓడేటి బాలిరెడ్డి,మండల నాయకులు కన్నెబోయిన ఐలయ్య, దాడిగేలా వెంకటేష్, ఆడప లక్ష్మీనారాయణ, కొక్కు రాకేష్, నేన్నాల రాకేష్, హరీష్,కార్యకర్తలు పాల్గొన్నారు

# సింగరేణి స్థాయి 55వవార్షిక రక్షణ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు..

## జెకెఓసి గనికి పలువిభాగాలలో ఉత్తమ బహుమతులు ....

ఇల్లందు, సెప్టెంబర్ 1(విజన్ ఆంధ్ర) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు సింగరేణి స్థాయి 55వ వార్షిక రక్షణ వార్షికోత్సవాల బహుమతుల ప్రధానం కార్యక్రమం శ్రీరాంపూర్ లో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో డీజీఎంఎస్ ఉజ్వల ధన్బాద్, డివైజిఎంఎస్ కన్నాన్ మరియు సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ బలరాం నాయక్ గారు ముఖ్య అతిథులుగా హాజరైనారు గత సంవత్సరం స్థానిక జెకెఓసి రక్షణ వారోత్సవాలలో అన్ని విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచినారు అందుకు గాను సింగరేణి వ్యాప్తంగా ఉపరితల గనుల విభాగంలో జెకెఓసి మొదటి స్థానంల్లో నిలిచింది శ్రీరాంపూర్ లో నిర్వహించిన వార్షికోత్సవంల్లో ముఖ్య అతిథుల చేతులమీదుగా బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఇల్లందు




ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ వీసం కృష్ణయ్య ,ఏరియా రక్షణ అధికారి మహ్మద్ జాకీర్ హుస్సేన్, జెకెఓసి గని మేనేజర్ శ్రీ పులి పూర్ణచంద్రరావు, గని రక్షణ అధికారి ఎజీ శివప్రసాదరావు, గుర్తింపు సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామ్మయ, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, జెకెఓసి ఫిట్ కార్యదర్శి నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎద్దు ఏడ్చిన వ్యవసాయం రైతు ఏడ్చిన రాజ్యం ఎప్పుడూ బాగుపడదు

## యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం తరిగొప్పుల మండల రైతులు

తరిగొప్పుల సెప్టెంబర్ 01 (విజన్ ఆంధ్ర ) జనగామ జిల్లా తరిగొప్పుల మండల యూరియా కొరతతో ఉదయాన్నే మండలరైతులు యూరియా కోసం ఫర్టిలైజర్ గోదాముల వద్ద బారుల్ తీరారు వర్షం పడుతున్న లెక్క చేయకుండా జూలైలో నిలుసోని ఎన్నో ఇబ్బందులు పాడుతూ క్యూలైన్లో నిలుచడం జరిగింది రైతులు తమ తమ ఆవేదన వ్యక్తం చేస్తూ ఎద్దు ఏడ్చిన వ్యవసాయం రైతు ఏడ్చిన రాజ్యం ఎప్పుడూ బాగుపడదని గణపతి బొప్పా మోరియా కావాలా యూరియా అనే నినాదాలతో రైతే రారాజు అంటారు పట్టెడు అన్నం పెట్టే రైతుకు ప్రభుత్వం పట్టించుకోకుండా ముందు జాగ్రత్తలు తీసుకోకుండా యూరియా కొరత ఏర్పరిచి రైతులను చాలా ఇబ్బందికి గురిచేస్తూ ఇబ్బంది పడుతున్నారని, ఒక పాస్ బుక్కుపై ఒకటే ఇస్తే ఎలా వ్యవసాయం ముందుకు సాగుతుంది అని నానా కష్టపడి అప్పు తెచ్చి విత్తనాలు పెట్టి పంట వేసుకుంటే యూరియా ఏసే దశలో వేయకుంటే ఇంత నష్టం వస్తదో ప్రభుత్వానికి ముందుచూపు సోయ లేదా అని



దుయ్యబట్టారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల పూర్తిగా పట్టి పర్వం లేనట్టు వ్యవహరిస్తుంది అని అన్నారు, ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని యూరియా సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఫెర్టిలైజర్ వేసే టైం అయిపోతుందని ఇంకా కాలయాపన చేస్తే రైతులు చాలా నష్టపోతారని వీలైనంతవరకు అచ్చు తొందరలో అధికారులు చొరవ తీసుకొని సర్వే చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు, రైతే దేశానికి వెన్నెముక అంటారు నేటి పాలకుల అసమర్థత వల్ల రైతులు అప్పుల పాలు కావాల్సి వస్తుంది అని పంటకు పెట్టిన పెట్టుబడులు రాక అప్పుల ఊబిలో చిక్కుకొని రైతులం హరి గోస పడాల్సి వస్తుందని అన్నారు.

# చీర్లవంచ గ్రామంలో ఎమ్మార్పీఎస్ గద్దె భూమి పూజ

వేములవాడ జూన్ 30 (విజన్ ఆంధ్ర) : వేములవాడ మండలం చీర్లవంచ గ్రామంలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భవ దినోత్సవం పురస్కరించుకొని గద్దెనిర్మానం కోసం భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా ఇంచార్జి పుట్ట రవి మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అనర్ ప్రభాకర్ మాదిగ ఎంఎస్పి అధ్యక్షులు ఖానాపూర్ లక్ష్మణ్ మాదిగ సీనియర్ నాయకులు మంగళ చంద్రమౌళి మాదిగ వేములవాడ మండల అధ్యక్షులు జింక శ్రీనివాస్ మాదిగ కుల సంఘం అధ్యక్షులు మానువాడ అంజయ్య మాదిగ, రవి బాబు, రమేష్, నరసయ్య కుల బాంధవులు అందరూ పాల్గొనడం జరిగింది. జులై 7 తారీఖున జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగించాలని 30 సంవత్సరాల ఎమ్మార్పీఎస్ పోరాటానికి సహకరించిన సమాజానికి అలాగే గ్రామంలో ఉన్నటువంటి అన్ని కుల సంఘాల నాయకులను అన్ని పార్టీల నాయకులను మహిళా సంఘాలను అందరినీ ఆహ్వానించి వారికి కృతజ్ఞతలు తెలుపవలసిందిగా ఈ సందర్భంగా ఈ సందర్భంగా పిలుపునియడం జరిగింది.

# గణనాథుని ఆశీస్సులు అందరిపై ఉండాలి..



సూర్యాపేట సెప్టెంబర్ 01:(విజన్ ఆంధ్ర) గణనాథుని ఆశీస్సులు అందరిపై ఉండాలని 25వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు కోల నాగరాజు అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని 25 వ వార్డులో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద గణేశుని నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు చేసారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ తొమ్మిది రోజులపాటు నిష్టగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకొని ఉత్సాహంగా శోభయాత్ర నిమజ్జనాన్ని పూర్తి చేసుకోవాలని సూచించారు. ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు.

వినాయకుడి నవరాత్రి ఉత్సవాలు కుల మతాలకు అతీతంగా జరుపుకోవడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొదల వీరబాబు శ్రావణి, మామిడి నాగరాజు శైలజ, గొండ్ర సైదులు ఉమ, గొండ్ర మల్లేష్ సంధ్య, నూకల నాగరాజు మాధవి, ముద్రబోయిన రాజు నవ్య,తదితరులు పాల్గొన్నారు.

# సాయిదత్త అపార్ట్మెంటులో ఘనంగా గణనాయకుడికి ప్రత్యేక పూజలు

మిర్యాలగూడ, సెప్టెంబర్ 1 (విజన్ ఆంధ్ర): సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని మయూరి నగర్ సాయిదత్త అపార్ట్మెంట్ లో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద అపార్ట్మెంట్ వాసులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా పూజలు నిర్వహించారు. కుల మతాలకు అతీతంగా అపార్ట్మెంట్లోని కుటుంబీకులు నిత్యం ఘనంగా గణనాధునికి విశేష పూజలు నిర్వహించారు. ఈ వేడుకలలో అపార్ట్మెంట్లోని ఓ ముస్లిం కుటుంబం పూజల్లో పాల్గొని, ఆది దేవుని పై తమ భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. పూజా కార్యక్రమాల అనంతరము అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అపార్ట్మెంట్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మాలఉద్యోగులారామోసపోకండిఎస్సి వర్గీకరణరద్దు కోసం ఉద్యమిద్దాం

- రోస్టర్ రద్దుకొరకనిఅనడం కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఉద్యోగుల కుట్ర
- మాలమహానాడుజాతీయఅధ్యక్షుడుడాక్టర్ పసుల రాంమూర్తి



నేలకొండపల్లి సెప్టెంబర్1 విజన్ ఆంధ్ర ప్రతినిధి : మాల మహానాడు ఆఫ్ ఇండియా ముఖ్య నాయకుల సమావేశం జరిగింది, ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాల మహానాడు జాతీయ అధ్యక్షులు డాక్టర్ పసుల రాంమూర్తి మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనాభా లెక్కల ప్రకారం కాకుండా మాదిగలకు అనుకూల వర్గీకరణ చేస్తె మాల ఉద్యోగులు వర్గీకరణ రద్దు అనకుండా రోస్టర్ ను మాత్రమే సరిచేయాలనడం ఉద్యమాన్ని తప్పుతోవ పట్టించడం అవుతుందని ఆయన తీవ్రంగా ఆరోపించారు. రాజ్యాంగానికి వ్యతిరేకంగా వర్గీకరణ తీర్పు సుప్రీంకోర్టు ఇస్తే నోరుమేదపని వాళ్ళు జాతికి ఏం న్యాయం చేస్తారని ఆయన ప్రశ్నించారు.సీఎం రేవంత్ రెడ్డి గల్లా పట్టి వర్గీకరణ చట్ట విరుద్ధంగా ఎందుకు చేశావని అడగాలని ఉద్యోగులను కోరారు, రోస్టర్ కూడా రద్దు చేస్తే వర్గీకరణ సంగతి ఏమిటన్నాడు స్థానిక సంస్థల ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ నేతలునాటకం ఆడిస్తున్నట్టు ఆడుతున్నారని మండి పడ్డారు, కొంత ఉద్యోగులు పదవి విరమణ చేసి ఉద్యమాన్ని తప్పు దోవ పట్టిస్తున్నారని డాక్టర్ పసుల రాంమూర్తి ఆరోపించారు, ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా చింతమల్ల సుందర్ రావు. ప్రధాన కార్యదర్శిగా గుమ్మడి కనకరాజులను ఆయన నియమించారు.ఈ కార్యక్రమంలో నీరుడు రాంబాబు, దారసంజీవ రావు, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ని ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉండాలి..

### ఎస్ ఎస్ సూపర్ మార్కెట్ ఆధ్వర్యంలో మహా అన్నదానం
### -సిరికొండ యువసేన కందకట్ల రాజు
### -విగ్రహ దాత పెరుగు సాయి ప్రకాష్ లావణ్య



రేగొండ సెప్టెంబర్ 1 (విజన్ ఆంధ్ర) రేగొండ, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో బాగుండాలని సిరికొండ యువసేన కందకట్ల రాజు అన్నారు. మండల కేంద్రంలోని గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఎస్ ఎస్ సూపర్ మార్కెట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యజమాని పెరుగు సాయి ప్రకాష్ లావణ్య దంపతుల నేతృత్వంలో వినాయకుని వద్ద గణపతి పూజ భక్తిశ్రద్ధలతో మహా అన్నదాన ప్రసాదం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిరికొండ యువసేన కందకట్ల రాజు హాజరై వెంగళ కార్తీక్ పద్మశాలి పంతులు ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదన్నారు. అన్నదానం కేవలం ఆహారాన్ని అందించడం కాదు, ఇది ఒక గొప్ప పుణ్యకార్యమని,అన్నదానం ద్వారా, మనం ఇతరులకు సహాయం చేసినప్పుడు, మనకు ఒక గొప్ప సంతృప్తి లభిస్తుంది. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు పలువురు తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా వినాయక నిమజ్జన శోభాయాత్ర

### - వేలంలో 26 వేలకు లడ్డు కైవసం-'మహమ్మద్ అత్తార్'



చేవెళ్ల,సెప్టెంబర్ 01 (విజన్ ఆంధ్ర): శ్రీ చైతన్య జూనియర్, డిగ్రీ కళాశాల, పల్లవి కిడ్స్ స్కూల్ ఆధ్వర్యంలో సోమవారం వినాయక నిమజ్జన శోభాయాత్ర జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ఉట్టి కొట్టే ఆటలో ఉత్సాహంగా పాల్గొన్నారు. మతసామరస్యానికి ప్రతీకగా లడ్డు వేలం నిర్వహించగా, పెద్ద లడ్డును మహమ్మద్ అత్తార్ రూ.26 వేలకు, రెండవ లడ్డును ప్రశాంత్, మైపాల్, మహమ్మద్ కైఫ్ రూ.35 వేలకు, మూడవ లడ్డును సీఈసీ ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు రూ.21 వేలకు కైవసం చేసుకున్నారు. పల్లవి కిడ్స్ స్కూల్ వినాయక లడ్డును మాణిక్యం రూ.35 వేలకు పొందారు. ఈ సందర్భంగా లడ్డు ను కైవసం చేసుకున్న వారిని అభినందించి విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.

# ఇల్లందు ఏరియా ఆగష్టు నెల బొగ్గు ఉత్పత్తి వివరాలు..



ఇల్లందు, సెప్టెంబర్ 1 (విజన్ ఆంధ్ర) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు ఏరియా జిఎం కార్యాలయంలో ఈ రోజు ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశంలో ఆగష్టు నెల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలను ఏరియా జి.యం శ్రీ వి.కృష్ణయ్య తెలిపారు. ఆగష్టు-2025 నెలకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి 3.93 లక్షల టన్నులకు గాను 1.79 లక్షల టన్నుల బొగ్గు తీసి మొత్తం 46 శాతం ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. అలాగే 0.16 లక్షల టన్నుల బొగ్గును రైల్వే మార్గం ద్వారా, 0.45 లక్షల టన్నులు రోడ్డు మార్గం ద్వారా మరియు ఆర్.సి.హెచ్.పి ద్వారా 1.25, ఇల్లందు ఏరియా లో మొత్తం 1.86 లక్షల టన్నుల బొగ్గు బట్వాడా చేయడం జరిగింది. ఆగస్టు నెలలో 4 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేసామని తెలిపారు. అదేవిధంగా ఇల్లందు ఏరియాకు కేటాయించిన వార్షిక బొగ్గు లక్ష్యం 14.41 లక్షల టన్నులకు గాను 10.66 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేసి 74% ఉన్నాము. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేసిన సంబంధిత అధికారులు, సూపర్వైజర్స్, యూనియన్ నాయకులకు మరియు ఉద్యోగులకు జి.యం ప్రత్యేకం అభినందనలు తెలిపారు అని అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం అన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు



సారంగాపూర్, సెప్టెంబర్ 01 (విజన్ ఆంధ్ర) : మండలంలోని బోరింగ్ తండా గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు సోమవారం నిర్మల్ జిల్లా నాయకులు మాజీ జడ్పిటిసిల ఫోరమ్ అధ్యక్షులు పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి సమక్షంలో పవర్ రాజేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ రెడ్డి పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. అంతకు ముందు బీజేపీ పార్టీ కి చెందిన రాథోడ్ రామారావు, ప్రహ్లాద్, తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో పవర్ రాజేష్, విజేష్, రాజు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై నిషేధాజ్ఞలు కొనసాగింపు....

- అనుమతి లేని డ్రోన్,డిజె సౌండ్స్ పై చర్యలు...
- రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు.
- పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా

గోదావరిఖని సెప్టెంబర్-01(విజన్ ఆంధ్ర) : సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల,పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం,అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమించిందని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడం లో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 2025 సెప్టెంబర్ 1 నుండి అక్టోబర్ 1 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతీయ న్యాయ సంహిత) బిఎన్ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

-డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు.....

చిన్నపిల్లలు వృద్దులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా,శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు.

వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఈ నిషేధాజ్ఞలు 2025 సెప్టెంబర్ 1 నుండి అక్టోబర్ 1 వరకు కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతీయ న్యాయ సంహిత) %దీచీూ% 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు.. రామగుండం పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) )నుండి మరియు 22 (2) (%ఖ) ఱ ( ఎ), ఱ% 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 %చీశీ ×ఱ% ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం తేది 01-09-2025 ఉదయం 6:00 నుండి 01-10- 2025 ఉదయం 6 గంటల వరకు అమలులో వుంటుంది. అని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటన లో తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము. మరియు శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

# యువత క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలి

**- రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయుడు ఆర్.అంజన్న**



చేవెళ్ల,సెప్టెంబర్ 01 (విజన్ ఆంధ్ర) : చేవెళ్ల మండల పరిధి అంతారం గ్రామంలో ప్రభుత్వ పాఠశాల రిటైర్డ్? ప్రధానోపాధ్యాయుడు ఆర్.అంజన్న, గ్రామస్తులు బాలన్నగౌడ్, సంజయ్యగౌడ్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ టోర్నమెంట్లో గ్రామానికి చెందిన 6టీంలు తలపడగా మొదటి బహుమతి రూ.3 వేలు, రెండో బహుమతి రూ.2 వేలు, తృతీయ బహుమతి విజేతలకు రూ.1 వెయ్యి చొప్పున అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల రిటైర్డ్? ప్రధానోపాధ్యాయుడు ఆర్.అంజన్న మాట్లాడుతూ.. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఇలాంటి టోర్నమెంట్లు ఎంతగానో దోహదపడుతాయని, యువత క్రీడలపై ఆసక్తి కనబర్చి రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రతిభ చాటి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగి ముస్ముందు మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ పోటీలు నిర్వహించేందుకు బాధ్యత వహిస్తానన్నారు. కార్యక్రమంలో క్రీడాకారులు బేగరి భూపాల్, శేఖర్, కుమార్, పి.వెంకటేష్, ఎం.శ్రీనివాస్, ఎం.అనంతరాములు, రాజేందర్, పి.నవీన్, శ్రీను గౌడ్, రాజు గౌడ్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు పరమేశ్వర్, గ్రామస్తులు సీహెచ్.సుధాకర్, బి.రామస్వామి, ప్రవీణ్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు శ్రీశైలం, ఆంజనేయులు గౌడ్, గ్రామ యువకులు పాల్గొన్నారు.



# భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలు

**-పరిశీలించినమాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పటేల్**

తానూర్,సెప్టెంబర్ 01(విజన్ ఆంధ్ర): తానూర్ మండలంలోని కోలూర్, మొగిలి, జౌలా (కె), తొండాల తోపాటు పలు గ్రామాల్లో ఇటీవలి భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలను, రోడ్లను సోమవారం ముధోల్ మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణ రావు పటేల్ పరిశీలించారు,ఈ సందర్భంగా ఆయన రైతులను కలిసి,వారికి ధైర్యం చెప్పారు, రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది "రైతులు ఎవరూ అధైర్య పడొద్దు, ప్రభుత్వం అన్ని రకాలుగా మీకు అండగా ఉంటుందని అన్నారు, ఈ విషయాన్ని ఇప్పటికే నిర్మల్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు,ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మైనార్టీ ఇంచార్జి లతీఫ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ చంద్రే, ముత్యం రెడ్డి,తానూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హెచ్. పుండ్లిక్, మాజీ కో ఆప్షన్ సభ్యులు చంద్రకాంత్, గోవింద్ పటేల్,మాజీ ఎంపీపీ లు సాదశివ్ పటేల్, మధు పటేల్, నాయకులు అట్టల్ దేవిదాస్,సురేష్ పటేల్, సాజిత్, దర్మేంధర్, కార్యకర్తలు,తదితరులు, పాల్గొన్నారు..

# ముధోల్ నియోజకవర్గ ఉద్యమకారుల చరిత్ర పుస్తకావిష్కరణ

తానూర్,సెప్టెంబర్ 01(విజన్ ఆంధ్ర): ముధోల్ నియోజకవర్గ ఉద్యమకారుల చరిత్రపై రచించిన పుస్తకావిష్కరణ కార్యక్రమం తానూర్ మండల కేంద్రంలోని వాగ్దేవి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో ఘనంగా జరిగింది,ఈ కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ముప్పు రామకృష్ణ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు,ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ, నీళ్లు, నిధులు, నియామకాల కోసం జరిగిన తెలంగాణ ఉద్యమ లక్ష్యాలను సాధించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు,తానూర్, బోసి గ్రామాల్లో జరిగిన ఉద్యమాల గురించి ఆయన వివరించారు, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని బాగా చదువుకోవాలని సూచించారు,ఈ కార్యక్రమంలో పుస్తక రచయిత జాదవ్ పుండ్లిక్ రావ్ పాటిల్, పాఠశాల డైరెక్టర్ అరవింద రెడ్డి, కరస్పాండెంట్ అవినాష్, మేనేజ్‌మెంట్ సభ్యురాలు సుమలత, ప్రిన్సిపాల్



ఉషాకిరణ్మై, ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి చాకేటి లస్మన్న, తెలంగాణ విద్యావంతుల వేదిక నాయకులు సతీష్, రాజారెడ్డి, హట్టేరావు లక్ష్మణ్, ఉద్యమకారులు డాక్టర్ రాజు, చంద్రకాంత్, షేక్ షకీల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా నిమజ్జనాలు చేపట్టాలి

**-సిఐ పులి.రమేష్**



విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 01 భీమదేవరపల్లి : ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనాలు చేపట్టాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ పులి రమేష్ అన్నారు.సోమవారం మండలం లోని కొత్తపల్లి, భీమదేవరపల్లి చెరువు వద్ద ఏర్పాట్లను ఎస్సై రాజు, నాయబ్ తహసిల్దార్ సూర్యం,పంచాయతీ కార్యదర్శి లతో పరిశీలించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడు తూ.. మండల పరిధిలోని ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమాలు చేపట్టాలని, అన్ని చెరువుల వద్ద నిమజ్జన సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వివిధ శాఖల అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వేములవాడ పట్టణంలో యూరియా కొరత

**-ఎరువుల కోసం లైన్ లో నిల్చున్న రైతన్నల బాధలను చూసి నిరసన చేసిన బిఆర్ఎస్ నాయకులు**

వేములవాడ టౌన్ సెప్టెంబర్ 1 (విజన్ ఆంధ్ర) వేములవాడ పట్టణంలో యూరియా కోసం రైతన్నలు సోమవారం ఉదయం నుంచి భారీగా క్యూ కట్టారు. గత కొన్ని రోజులుగా యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నామని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ తీసుకొని రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని రైతన్నలు వేడుకుంటున్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం సమీపంలో పలు ఫర్టిలైజర్ షాప్ ల వద్ద రైతన్నలు గుమ్మిగూడి దర్శనమిచ్చారు పట్టణ,రూరల్ రైతులు లైన్ లో ఉండి నిరసపడిన మహిళ రైతులకు వాటర్ బాటిల్స్ అందించి సంఘీభావం గా రైతుల పక్షానా బిఆర్ఎస్ పార్టీ పక్షాన నిరసన చేశారు .ఈ సందర్భంగా సినియర్ నాయకులు నిమ్మశెట్టి విజయ్,సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజులు మాట్లడుతూ రైతులకు ఇందిరమ్మ రాజ్యం తెస్తానని ఉమ్మడి రాష్ట్రంలో రైతులకు ఏ గోస పడ్డారో అవిధంగానే నీళ్లకోసం,కరెంట్ కోసం ఇప్పటి యూరియా కోసం ఆనాటి రోజులు తెచ్చాడని ఏద్దేవా చేశారు.రైతు ఏడ్చిన రాజ్యం,ఎద్దు ఏడ్చిన ఏవుసం వల్ల ప్రభుత్వం ఎక్కువ కాలం నిలబడదని విమర్శించారు.వ్యవసాయమంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,స్థానిక కాంగ్రెస్ నాయకులు లైన్ లో నిల్చున్న వృక్తులు రైతులు కారని కావాలని చేస్తున్నారని మాట్లాడడం సిగ్గుచేటు అని కండ్లు ఉండి చూడలేని స్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉందనీ అన్నారు.రాజన్న సిరిసిల్లలో యూరియా కొరత లేదనీ అజ్ఞానంతో మాట్లాడుతున్నారని విమర్శించారు.మొన్న స్థానిక ఎమ్మెల్యే స్వంత గ్రామం రుద్రంగిలో,నిన్న మొన్న చందుర్తిలో,ఎల్లారెడ్డి పేట ఈరోజు వేములవాడ నియోజకవర్గ కేంద్రంలో యూరియా కోసం బారులు తిరరానీ ,క్యూలో నిల్చున్న రైతులే స్వయానా 10యేండ్లల్లో ఎప్పుడు క్యూలో నిల్చోలేదనీ అంటున్నారనీ ప్రశ్నించారు బిజెపి,రాష్ట్రంలో కాంగ్రెస్ యూరియా కొరత సృష్టించి రైతులను ఆరిగోసపెడుతున్నారనీ మండిపడ్డారు. ఇకనైనా సకాలంలో రైతులకు యూరియా సరఫరా చేయాలని బిఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోస్కుల రవి,సినియర్ నాయకులు ఈర్లపల్లి రాజు,మారం కుమార్,శ్రీకాంత్ గౌడ్,నిరటి మల్లేశం,ఆంజత్ పాష,మంతె సందీప్,ఆసద్,పోతు అనీల్,షాహిద్,కోమిరె వెంకటసాయి,ఉమర్,రాజు తదితర బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# పేదలకు భూమి ఇవ్వాలి : సిపిఐ డిమాండ్



చేవెళ్ల, సెప్టెంబర్ 01 (విజన్ ఆంధ్ర) : న్యాలట గ్రామంలోని సర్వే నెంబర్ 240లో 7 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇండ్లు లేని నిరుపేదలకు కేటాయించాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే.రామస్వామి డిమాండ్ చేశారు. సోమవారం చేవెళ్ల ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేసిన ఆయన కొంతమంది భూ బకాసురులు భూమిని కబ్జా చేశారని, ప్రభుత్వమే తిరిగి స్వాధీనం చేసి పేదలకు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి ఎం.సత్తిరెడ్డి, ఇన్సాబ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బుల్, ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, గీతా పనివాళ్ల సంఘం మండల కార్యదర్శి కృష్ణ గౌడ్, రామన్నగూడ గ్రామ శాఖ కార్యదర్శి పాపయ్య, ఏఐటియుసి మండల అధ్యక్షుడు శివ, నాన్చేరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ బెస్ట్ రైడర్‌గా తరంగిణి

వాజేడు,సెప్టెంబరు1(విజన్ ఆంధ్ర):గత సంవత్సరం తండ్రిని కోల్పోయిన తరంగిణి, తల్లి సాయంతో కబడ్డీ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి చిన్నతనంలోనే తండ్రి కోరికను నెరవేర్చింది. వివరాల్లోకి వెళితే.. ములుగు జిల్లా, వాజేడు మండలం, పెనుగోలు కాలనీ బాలలక్ష్మీపురం గ్రామానికి చెందిన ఉయిక రమేష్, రంబాయిల పెద్ద కుమార్తె తరంగిణి (13) ఖమ్మం జిల్లా, పాలేరు లోని నవోదయ విద్యాలయంలో ఏడవ తరగతి చదువుతోంది. అయితే ఆగస్టు నెల చివరి ఆదివారం కర్ణాటకలో జరిగిన నేషనల్ జూనియర్ కబడ్డీ పోటీల్లో తరంగిణి ఉత్తమ ఆటను కనపరిచినందుకు బెస్ట్ రైడర్ అవార్డు అందుకుంది. ఏజెన్సీ ప్రాంతం మారుమూల చిన్న ఆదివాసి గ్రామం పెనుగోలు కాలనీ నుండి కర్ణాటక లో జరిగిన కబడ్డీ పోటీల్లో అవార్డు అందుకున్న తరంగిణిని పలువురు అభినందించారు. ఇకముందు జరగబోయే ఆటల్లో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి తల్లిదండ్రులతో పాటు పాఠశాలకు, పుట్టిన ఊరుకు మంచి పేరు తీసుకుని రావాలని పలువురు అన్నారు.



# పుట్టిన రోజున పాఠశాలలో మొక్క నాటిన విద్యార్థి



చేవెళ్ల,సెప్టెంబర్ 01 (విజన్ ఆంధ్ర): తన పుట్టిన రోజు సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థి స్కూల్ ఆవరణలో ఒక మొక్కనాటాడు. వివరాల్లోకి వెళ్తే చేవెళ్ల మండల పరిధి తంగడిపల్లి గ్రామంలోని జడ్పీహెచ్ఎస్లో 6వ తరగతి చదువుతున్న కార్తీక్‌రెడ్డి అనే విద్యార్థి సోమవారం తన పుట్టిన రోజును పురస్కరించుకొని గెజిటెడ్ హెడ్ మాస్టర్ గోపాల్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో అల్లనేరేడు మొక్కను నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా పాఠశాల జీహెచ్ఎం గోపాల్ మాట్లాడుతూ... పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల జన్మదినం రోజున ఒక మొక్క నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. మొక్కలు నాటి పచ్చదనం పెంచి పర్యావరణ పరిరక్షణకు పాటు పడే విధంగా విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో విద్యార్థి తండ్రి శ్రీనివాస్రెడ్డి, ఉపాధ్యాయులు జనార్దన్, రాంచంద్రయ్య, బాలలింగం, మల్లేశం, శ్రీకాంత్, జయశ్రీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# రామగుండం ఏరియా-1లో వార్షిక క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభం..




రామగుండం ఏరియా%-%1 పరిధిలో 2025-26వ వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ (డబ్ల్యూ పి ఎస్& జి ఎ ) ఆధ్వర్యంలో అంతర్విభాగాల వార్షిక క్రీడా పోటీలను జవహర్‌లాల్ నెహ్రూ క్రీడా మైదానంలో శనివారం ఘనంగా ప్రారంభించారు. ఆర్జీ-1 జీఎం డి. లలిత్‌కుమార్ ఆదేశాల మేరకు పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్‌రెడ్డి పోటీలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా నిర్వహించిన బాస్కెట్‌బాల్ పోటీలలో జిడికే%-%11 గ్రూప్ ప్రథమ స్థానాన్ని దక్కించుకోగా, జిడికే%-%1 గ్రూప్ ద్వితీయ స్థానంలో నిలిచింది. ఎంపికైన జట్లను త్వరలో జరగనున్న నియర్‌బై స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ..ఆర్జీ%-%1లోని గనులు మరియు విభాగాలలో పనిచేస్తున్న ఉద్యోగుల ప్రతిభను వెలికితీయడానికి, వారిలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడానికి ఈ పోటీలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఉద్యోగుల మానసిక ఉల్లాసం, ఆత్మవిశ్వాసం పెరుగుదలకు క్రీడలు ఎంతో దోహదం చేస్తాయి అని పేర్కొన్నారు.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నిర్వాహకులు, ఉద్యోగులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రమణక్కపేటలోని ఎస్సీ వాడను ముంచిన భారీ వరద



మంగపేట సెప్టెంబర్ 01బీ (విజన్ ఆంధ్ర) : మంగపేట మండలం రమణక్కపేట గ్రామంలో గల( సి ఎస్ ఐ)ఎస్సీ కాలనీలో సోమవారం ఉదయం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షం కారణంగా మల్లూరు వాగు నర్సింహసాగర్ ప్రాజెక్టు కుడి కాలువ నుండి వచ్చే పంట కాలువ వరద ఉధృతికి తెగి ఆ పక్కన ఉన్నటువంటి ఎస్సీ కాలనీ లోకి వరద రావడం వల్ల ఇండ్లలోకి భారీగా నీళ్లు రావడం జరిగింది. వరద వల్ల కాలనీవాసుల ఇంటిలోని బియ్యం మంచాలు బీరువాలు ఇంటి సామాగ్రి మొత్తం తడిసిపోయి మునిగిపోయి భారీ ఎత్తున నష్టం జరిగింది ఇట్టి దుర్ఘటనపై సంబంధిత మండల రెవెన్యూ అధికారులు స్పందించి వరద ముంపుకు గురైన పేద ప్రజల కుటుంబాలను ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# గిరిజనుల మధ్య చిచ్చు పెడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

## -గిరిజన శక్తి అధ్యక్షులు రాథోడ్ రామనాథ్ నాయక్



భైంసా,సెప్టెంబర్ 01 (విజన్ ఆంధ్ర): గిరిజన తెగల మధ్య విభేదాలు సృష్టిస్తున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, మాజీ ఎంపీ సోయం బాబురావులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని గిరిజన శక్తి అధ్యక్షులు రాథోడ్ రామనాథ్ నాయక్ డిమాండ్ చేశారు, భైంసాలో మీడియాతో మాట్లాడిన ఆయన, స్వార్థ రాజకీయాల కోసమే ఈ ఇద్దరు నాయకులు గిరిజనుల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆరోపించారు, దివంగత ప్రధాని ఇందిరా గాంధీ హయాంలో 1976 పార్లమెంట్ చట్టం ద్వారా లంబాడీలను గిరిజన జాబితాలో చేర్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు, ఒకే భాష, సంస్కృతి, సంప్రదాయం కలిగిన తెగలను ఒకే కేటగిరీలో చేర్చాలనే ఉద్దేశంతోనే లంబాడీలను గిరిజనులుగా గుర్తించారని వివరించారు,ఈ వాస్తవాలు తెలియకుండా కొంతమంది కుట్రలు చేస్తున్నారని, ఈ కుట్రలను తక్షణమే మానుకోవాలని ఆయన హెచ్చరించారు.

# ఆశా వర్కర్లను అర్ధరాత్రి ముందస్తు అరెస్టు చేయ్యడం... చాలా దారుణం

## వేములవాడ మండల బిజెపి అధ్యక్షులు బుర్ర శేఖర్ గౌడ్



వేములవాడ టౌన్ సెప్టెంబర్ 1 (విజన్ ఆంధ్ర) : వేములవాడ మండలానికి చెందిన ఆశ వర్కర్లను అర్ధరాత్రి ముందస్తుగా అరెస్టు చేయడంపై భారతీయ జనతా పార్టీ వేములవాడ అర్బన్ మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ మాట్లాడుతూ కరోనా సమయంలో వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పేద ప్రజలకు సేవ చేసిన ఆశ వర్కర్లు. ప్రతిరోజు గ్రామాలలో రాత్రి, పగలు గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండే ఆశా వర్కర్ల న్యాయబద్ధమైన సమస్యల గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడానికి వారు శాంతియుతంగా కార్యక్రమాలు చేస్తామనుకుంటే, వారిని అర్ధరాత్రి ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లలో పెట్టి భయభ్రాంతులకు గురిచేయడాన్ని భారతీయ జనతా పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నా మని, ఆశా వర్కర్ ల సమస్యలు పరిష్కరించకుంటే వారికి మద్దతుగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటం చేస్తామన్నారు.

# వినాయక విగ్రహాల తరలింపు సమయంలో జాగ్రత్తలు పాటించాలి

## వినాయక నిమజ్జనం తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.



పెద్దపల్లి, సెప్టెంబర్-01( విజన్ ఆంధ్ర) : వినాయక విగ్రహాల తరలింపు సమయంలో జాగ్రత్తలు పాటించి వైభవోపేతంగా గణేష్ నిమజ్జన ఉత్సవాల నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.

సోమవారం కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ వేణు, పెద్దపల్లి డిసిపి కరుణాకర్ లతో కలిసి సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వినాయక నిమజ్జనానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లాలోని 4 పట్టణ ప్రాంతాలలో నిమజ్జనం కొరకు మున్సిపాలిటీ స్థాయిలో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన విగ్రహాల నిమజ్జనం ఎక్కడ జరుగుతుందో పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

ట్రాఫిక్ నియంత్రణ, నిమజ్జనం పాయింట్ల వద్ద ఏర్పాట్లు తదితర అంశాల్లో ముందస్తు ఏర్పాట్లు చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. గణపతి విగ్రహాల తరలింపు సమయంలో ఎక్కడ విద్యుత్ షాక్ గురి కాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. హైదరాబాద్ లో ఇటీవల జరిగిన దుర్ఘటన దృష్టిలో పెట్టుకుని అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు స్వీయ నియంత్రణ పాటించాలని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో ఉన్న పెద్ద నిమజ్జన పాయింట్లు వద్ద అవసరమైన బ్యారికేడ్ల, క్రేన్లు, విద్యుత్ సరఫరా, త్రాగునీరు, లైటింగ్ ఇతర ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అన్నారు.

నిమజ్జనం సందర్భంగా జిల్లాలో ఎక్కడ మద్యం అమ్మడానికి వీలు లేదని, మధ్య నిషేధం కట్టు దిట్టంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి నిమజ్జనం పాయింట్ వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, 3 షిఫ్టుల్లో పారిశుధ్య సిబ్బంది నియమించి పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

నిమజ్జనం పాయింట్ల వద్ద క్రేన్ లలో అదనపు డ్రైవర్ లు, క్రైయిన్ మరమ్మత్తు చేసే మేకానిక్ లను అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. నిమజ్జనం రోజు నాడు ఉదయం క్రెయిన్ లు సిద్దంగా ఉండాలని అన్నారు. విగ్రహాల తరలింపు సమయంలో అడ్డు వచ్చే చెట్టు కొమ్మలను తొలగించాలని అన్నారు.

నిమజ్జనం పాయింట్ల వద్ద అవసరమైన మేర గజ ఈత గాళ్ళ ను షిఫ్టుల వారిగా నియమించాలని, స్విమ్మర్స్ తో ముందుగానే చర్చించి వారికి షిఫ్ట్ వివరాలు తెలియజేయాలని అన్నారు.

గణేష్ విగ్రహం నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని, నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మతు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో ఎత్తైన విగ్రహాల తరలింపు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. విగ్రహాల తరలింపుకు అడ్డు వచ్చే ఇంటర్నెట్, టీవీ కేబుల్ లను సరి చేయాలని అన్నారు.

డిసిపి కరుణాకర్ మాట్లాడుతూ... నిమజ్జనం రోజు ఊరేగింపు కార్యక్రమం, చివరి పూజ సూర్యాస్తమం కంటే ముందే ప్రారంభించాలని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో 2500 విగ్రహాలు, మంచిర్యాల నుంచి మరో 2 వేల విగ్రహాల వరకు గోదావరి బ్రిడ్జిపై వస్తాయని అంచనా ఉన్నట్లు తెలిపారు. నిమజ్జనం నాడు విగ్రహం తరలించే వాహనాలు ముందుగా బుక్ చేసుకోవాలని, విగ్రహం తరలించే రూట్ మ్యాప్ ఫైనల్ చేసుకోవాలని అన్నారు. వినాయక మండపం సమీపంలో ఎక్కడైనా మద్యం బెల్ట్ షాపు ఉంటే మద్యం విక్రయాలను కంట్రోల్ చేయాలని, అబ్కారీ శాఖ అధికారులు బెల్ట్ షాపుల సమాచారాన్ని తక్షణమే పోలీసులకు అందించాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు.మున్సిపల్ కార్పొరేషన్, ఉత్సవ సభ్యులు, పోలీస్ అధికారులు సమన్వయంతో నిమజ్జన సమయంలో రూట్ మ్యాప్ ఫైనల్ చేయాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ వద్ద త్రాగునీటి సరఫరా సమృద్ధిగా అందుబాటులో ఉండాలని అన్నారు. ఆర్టిసి నుంచి డ్రైవర్లు, మేకానిక్ అందుబాటులో ఉండాలని అన్నారు. ప్రశాంత వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలు జరపడానికి సంపూర్ణ సహకారం పోలీస్ శాఖ నుంచి అందిస్తామని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, ఏసిపి లు , సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ కాళేశ్వరం క్షేత్రంలో లక్ష్మీ గణపతి హెూమం.!

మహాదేవపూర్, సెప్టెంబర్ 01 (విజన్ ఆంధ్ర) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం గ్రామంలోని దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి పుణ్యక్షేత్రంలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 03-09-25 బుధవారం ఉదయం 11:00 గంటలకు ప్రత్యేకంగా లక్ష్మీ గణపతి హెూమం, అనంతరం అన్నదానం నిర్వహించబడును ఈ హెూమంలో పాల్గొనే భక్తులు, గ్రామస్తులు ముందుగా దేవస్థానం కౌంటర్లో 1116/- రూపాలను చెల్లించి హెూమంలో పాల్గొనే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి ప్రసాదాన్ని స్వీకరించి స్వామి కృపకు పాత్రులు కాగలరు,

**శ్రీ కాళేశ్వరం క్షేత్రంలో సంపూర్ణ చంద్రగ్రహణం:** శ్రీ కాళేశ్వరం క్షేత్రం నందు రానున్న 07-09-25 ఆదివారం రోజున సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా ఉదయం 12:00 గంటలకు ద్వారబంధనం చేసి తిరిగి తెల్లవారు సోమవారం సంప్రోక్షణ పూజా కార్యక్రమం అనంతరం ఉదయం 07:30 గంటలకు భక్తులను దర్శనానికి అనుమతించడం జరుగుతుందని దేవస్థానం అధికారులు తెలియజేశారు

## సీజనల్ వ్యాధులతో అప్రమత్తం



విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 01 భీమదేవరపల్లి : సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని, ఏ మాత్రం నిర్లక్ష్యం చేయవద్దని వంగర పి హెచ్ సి డాక్టర్ రూబీనా అన్నారు.సోమవారం మండలంలోని మాణిక్య పూర్ గ్రామంలో 50 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు.పలువురు జ్వర పీడితులకి రక్త నమూనాలను సేకరించి, పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కి పంపించారు. ఈ సందర్భంగా డాక్టర్ రూబీనా మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. జ్వరం వచ్చిన వెంటనే ప్రభుత్వ ఆస్పత్రిలో మెరుగైన వైద్యం చేయించుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. గ్రామాల్లో అర్హత లేని వారి వద్ద వైద్యం చేయించు కోవద్దని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో డాక్టర్ రెహమాన్, డాక్టర్ దినేష్, సూపర్వైజర్ వాణి, ఏఎన్ఎం రఫత్ పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

### - ముగ్గురు మంది అరెస్ట్



జహీరాబాద్ సెప్టెంబర్ 01 (విజనఆంధ్ర) : జహీరాబాద్ పట్టణ పోలీసులు మంగళవారం పేకాట స్థావరంపై దాడి చేసి ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా వారి వద్ద నుండి రూ.15,800 నగదు, 52 పేకాట ముకలు, 4 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు జహీరాబాద్ పట్టణంలోని మస్తాన్ కాలనీలో పేకాట ఆడుతున్నారని తెలుసుకుని, టౌన్ ఎస్ఐ వినయ్‌కుమార్, సిబ్బంది తో కలిసి దాడి నిర్వహించారు. పేకాట ఆడుతున్న వారిపై కేసులు నమోదు చేసి, విచారణ కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అలాగే ఇలాంటి అక్రమ కార్యకలాపాల్లో పాల్గొనే వారికి కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## విద్య ఉద్యోగంలో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదం అభినందనీయం



మంగపేట సెప్టెంబర్ 01 , (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్టంలో విద్య ఉద్యోగ అవకాశాల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం రాహుల్ గాంధీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ల ఆధ్వర్యంలో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క 42 శాతం బీసీ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టగా సభ్యులందరూ సంపూర్ణ మద్దతు తెలపడం పట్ల హర్షం వ్యక్తపరిచిన కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండలశాఖ అధ్యక్షుడు ముత్తినేని ఆదినారాయణ సోమవారం ఆదినారాయణ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాహుల్ గాంధీ తెలంగాణలో నివసిస్తున్న బీసీలకు 42 శాతం విద్య, ఉద్యోగాల్లో స్థానిక సంస్థలల్లో పూర్తిస్థాయిలో రిజర్వేషన్లు అమలు చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క లకు అలాగే మంత్రివర్గానికి శాసన సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పురుగుల నివారణకు సామగ్రి పంపిణీ




జహీరాబాద్ సెప్టెంబర్ 01 (విజన్ఆంధ్ర) : డి.డి.ఎస్ - కె.వి.కె ఆధ్వర్యంలో జహీరాబాద్, మొగుడాంపల్లి, న్యాల్కల్, ఝరాసంగం మరియు కంగ్టి మండలాలకు చెందిన గ్రామాలు : హుగ్గెలి, తుంకుంట, బుర్దిపాడు, సత్వర్, కొత్తూరు-బి, రేజింతాలు, మెట్లకుంట, కుప్పానగర్, గౌసాబాద్ తండా, దెగుల్వాడీ గ్రామాల్లో సామూహిక ప్రదర్శన క్షేత్రాలలో (సి.ఎఫ్.ఎల్.డి) భాగంగా సోయాబీన్ పంటలో పురుగుల నివారణ కోసం రైతులకు అవసరమైన సామగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు జిగురాకు అట్టలు, పంచగవ్య 1250 లీటర్లు, దశపర్ణి కషాయం 1500 లీటర్లు, వేప నూనె 150 లీటర్లు గత 20 రోజులుగా సుమారు 250 ఎకరాలకు పంపిణీ చేశారు. సస్యరక్షణ శాస్త్రవేత్త డా. ఎన్. స్నేహలత మాట్లాడుతూ... సోయాబీన్ పంటలో తెల్లదూమ, పచ్చదోమ, పెనుబంక, తామర పురుగుల నివారణకు పచ్చ, నీలి రంగుల జిగురాకు అట్టలు (12 ఎకరాలకు) అమర్చడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయి అని తెలిపారు. అలాగే దశపర్ణి కషాయం వాడితే లద్దీదశలు రసం పీల్చే పురుగులను అరికట్టవచ్చు అని వివరించారు. చెరుకులో వచ్చే వేరు తొలిచూపురుగు జీవచక్రం, నష్టపరిచే విధానం పై అవగాహన కల్పించారు. మట్టి విభాగం వారు మాట్లాడుతూ... సోయాబీన్ పంటలో ఎరువుల యాజమాన్యం కోసం ప్రస్తుతం 19:19:19 వాడాలని, పంచగవ్య 16 రకాల పోషకాలు కలిగి ఉండి మొక్క ఎదుగుదలకు, రోగ నిరోధక శక్తి పెంపుకు తోడ్పడుతుంది అని వివరించారు. ఈ కార్యక్రమంలో 10 గ్రామాల రైతులు, మల్లారెడ్డి వ్యవసాయ యూనివర్సిటీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతుల బాధలు పట్టించుకోని మంత్రి పొన్నం ప్రభాకర్

### యూరియా కొరకు బిఆర్ఎస్ రైతులతో కలిసి ధర్నా రాస్తారోకో



హుస్నాబాద్ విజన్ అంధ్ర సెప్టెంబర్ 1 : ఎరువుల కోసం రైతులు రోజుల తరపడి ఆశతో ఎదురు చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వనికి కనీసం పట్టింపు లేకుండా పరిపాలన చేస్తుందని బిఆర్ఎస్ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో రైతులతో కలిసి ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకోవడం తప్ప ఆచరణలో చూపించడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు. ప్రభుత్వనికి ముందు చూపు లేకపోవడం వలనే యూరియా కోరుత ఏర్పాడినట్లు స్పష్టంగా తెలుస్తుందని, రైతులు ఎరువులు కోసం రోడ్లు ఎక్కుతున్న కాంగ్రెస్ ప్రభుత్వనికి అలోచన రావడం లేదన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ ప్రాంత రైతుల బాధలను ఎ మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. వారానికి ఒకటి రెండు లారీల లోడు యూరియా వస్తే ఏమి సరిపోతుందని ప్రశ్నించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ ప్రాంత రైతుల ఇబ్బందులు పట్టించుకునే తీరిక లేకుండా ఉన్నట్టు కనబడుతుందని, రైతులు నమ్మి ఓట్లు వేసి హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే రైతులదరిని నట్టేట్ట ముంచినారన్నారు.కనీసం ఇప్పటికైన కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోని రైతులకు యూరియా బాధను తీర్చాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందని,లేకుంటే రైతుల పక్షాన నిలపడి పోరాటం చేస్తామని ప్రభుత్వన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి పట్టణ అధ్యక్షులు ఎంఎ అన్వర్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు గంగ%శీ% మధు సుధన్ రెడ్డి సీనియర్ నాయకులు వంగ వెంకట్ రామ్ రెడ్డి, బిలునాయక్,ఎడబోయిన తిరుపతి రెడ్డి,అలుమల్ల ప్రభాకర్ రెడ్డి, గద్దల రమేష్, బుర్ర శ్రీనివాస్, లక్ష్మన్ నాయక్, పూదరి రవీందర్, మేకల వికాస్ యాదవ్, మరియు రైతలు పాల్గొన్నారు.

## బహిరంగ సభను జయప్రదం చేయండి



స్టేషన్ ఘన్ పూర్, సెప్టెంబర్ 1 (విజన్ ఆంధ్ర): ఈనెల 17న జనగామలో జరగనున్న తెలంగాణ రైతంగా సాయుధా పోరాట వారోత్సవాల బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం చిల్పూర్ మండల శాఖ కార్యదర్శి సాదం రమేష్ పిలుపునిచ్చారు. జనగామ జిల్లా చిల్పూర్ మండలంలోని వివిధ గ్రామాలలో సోమవారం వారోత్సవాల కరపత్రాలను పంపిణీ చేశారు. మండలంలోని పత్తెపూర్, లింగంపల్లి, శ్రీపతిపల్లి, కొండాపూర్, మల్కాపూర్, చిల్పూర్ గ్రామాలలో ఈరోజున కరపత్రాలు పంపిణి చేస్తూ ఈనెల 17 వ తేదీన జనగామ జిల్లా కేంద్ర%శీ%లో జరుగు బహిరంగ సభ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు సాదం శ్రీనివాస్, ముడిక భీమయ్య, పోలు శ్రీనివాస్, బర్మ రవి, పురమని శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఝరాసంగంలో రేషన్ కార్డుల పంపిణీ

జహీరాబాద్ సెప్టెంబర్ 01 (విజనఆంధ్ర): దాదాపు పది సంవత్సరాల అనంతరం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడంతో రేషన్ కార్డుల పంపిణీకి మోక్షం లభించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందజేస్తున్నట్టు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హన్మంత్‌రావు పాటిల్ తెలిపారు. ఈ క్రమంలో సోమవారం మండల కేంద్రమైన ఝరాసంగంలో మంజూరు అయిన 156 రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లయ్య స్వామి, మల్లికార్జున పాటిల్, అష్రఫ్ అలీ, లియకత్ అలీ, రాజేందర్ సింగ్, డీలర్ సంగన్న, నర్సింలు, యూత్ కాంగ్రెస్ నాయకులు ఫక్రోద్దీన్, అన్వార్, అనిల్, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## కాలనీలు మునగకుండా తక్షణ చర్యలు చేపట్టాలి

- సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కి వినతి
- వర్షాలు పడితే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు
- సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఏ.మాణిక్యం



జహీరాబాద్ సెప్టెంబర్ 01 (విజన్ఆంధ్ర): జహీరాబాద్ పట్టణంలోని వర్షాల కారణంగా వసంత్ విహార్, డ్రీమ్ వ్యాలీ కాలనీలు మునగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని, హైవే నుండి భరత్ నగర్ వరకు రోడ్డు బాగు చేసి కొత్త రోడ్ వేయాలని సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా అడిషనల్ కలెక్టర్‌కి వినతిపత్రం సమర్పించారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఏ.మాణిక్యం మాట్లాడుతూ... వర్షాలు పడితే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. వెంటనే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తాం అని హెచ్చరించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మున్సిపల్ కమిషనర్‌కి సమస్యలను వెంటనే పరిశీలించి పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్. మహిపాల్, ముత్తబీర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు స్టేషనరి పంపిణి

మంగపేట సెప్టెంబర్ 01, (విజన్ ఆంధ్ర): మండలంలో ఎంపీపీఎస్ పాత బ్రాహ్మణపల్లి పాఠశాల విద్యార్థులకు జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వెంకట్ సుశాంత్ పిప్పళ్ల (ఎన్ఆర్ఐ) పుట్టినరోజు సందర్భంగా సోమవారం పాఠశాల విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక ఉపాధ్యాయుడు గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ మా పాఠశాలలో విద్యార్థులకు కనీస సౌకర్యాలు అవసరాలు ఉన్నాయని సామాజిక వేత్త సోషల్ వర్కర్ కర్రీ రామ్మోహన్ ని సంప్రదించగా వారు జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మునిగాల రాకేష్ కు ఈ విషయం చెప్పగా తన స్నేహితుడు వెంకట్ సుశాంత్ పిప్పళ్ల (ఎన్ఆర్ఐ) కి విషయం తెలియచేయగానే తన పుట్టినరోజు సందర్భంగా పిల్లలకు 3000 వేల రూపాయలు విలువచేసే స్టేషనరీస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజ్మీర రాజేందర్ ద్వారా అందజేశారు అనంతరం ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులు పూర్వ విద్యార్థులు గ్రామ పెద్దలు సుశాంత్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి వారి సేవా గుణానికి ధన్యవాదాలు తెలిపారు.



# క్యాన్సర్‌తో బాధపడుతున్న యువకుడు

## .. ఆదుకోవాలని కుటుంబ సభ్యుల వేడుకోలు



స్టేషన్ ఘన్ పూర్, సెప్టెంబర్ 1 (విజన్ ఆంధ్ర): రక్త కణాల సంబంధిత క్యాన్సర్, పక్షవాతంతో బాధపడుతున్న యువకుడికి వైద్య చికిత్స అందించేందుకు రూ.10 లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పడంతో రెక్కాడితే డొక్కాడని ఆ పేద కుటుంబం దాతలు చేయూత కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. జనగామ జిల్లా చిలుపూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన దామెర వీరస్వామి దంపతుల కథనం ప్రకారం... రాకేష్ రెండో సంతానం. ఇతడు గత రెండు సంవత్సరాల నుండి రక్త కణాల క్యాన్సర్ తో బాధపడుతున్నాడు. వీరస్వామి కౌలు రైతుగా వ్యవసాయం చేస్తుండగా రాకేశ్ హైదారాబాద్ లో ఒక ప్రైవేటు కంపెనీలో వర్కర్ గా పని చేసేవాడు. ఈ క్రమంలో విధి వక్రీకరించింది రక్త కణాల సంబంధం క్యాన్సర్ వ్యాధి సోకింది ఈ వ్యాధి వచ్చిన సమయంలో వెన్నముక దగ్గర రక్తం గడ్డకట్టడం వల్ల వెన్నుపామును కుదించింది. కాళ్ళు పక్షవాతానికి గురయ్యాయి. ఈ వ్యాధి నుండి కాపాడుకునే బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్‌లో చేరడం జరిగింది. ఆరోగ్యశ్రీ వర్తించదని రూ.10 లక్షల వరకు అవుతుందని అక్కడి వైద్యులు చెప్పడంతో అతన్ని నిమ్స్ హైదరాబాద్‌కు తరలించాము. ఎల్ వో సి ద్వారా 3 లక్షలు నమకూరాయి 6 నెలల వ్యవధిలో చికిత్స కోసం అప్పు చేసి క్యాన్సర్ నయం చేయించాం. కానీ వెన్నుపాము, కాళ్ళు కోలుకోలేదు. ఫిజియోథెరపీ కోసం మరో 5 లక్షలు ఖర్చు చేస్తే కొంత మెరుగు కనిపించింది కానీ పూర్తి స్థాయి రికవరీ కాలేదు. ఇప్పుడు అతనికి రోబో టెక్నాలజీ, నరాల ఇంజెక్షన్ ద్వారా మెరుగైన చికిత్స అవసరం అని డాక్టర్లు చెబుతున్నారు. దీనికి సుమారు 6 లక్షలు ఖర్చు అవుతుందని చెప్పారు. ఇప్పటివరకు చేయించిన వైద్య కోసం ఖర్చు చేసిన డబ్బు అంతా అప్పుల తెచ్చినవే ఊర్లో ఇల్లు తప్ప ఇతర ఆస్తులు లేవని ఆవేదన చెందారు. నా కొడుకు రాకేష్ కి మెరుగైన వైద్యము కోసం ఆర్థిక సహాయం అందించాలని స్వామి దంపతులు వేడుకున్నారు. ఈ నెంబర్ల ద్వారా ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. 9573875020.A/C ,43538891064, IFSC.SBIN0021514

# 'స్థానిక' ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చెయ్యాలి

## బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ



మంగపేట సెప్టెంబర్ 01, (విజన్ ఆంధ్ర): స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న క్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచెయ్యాలని కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది ఎ హామీలను పూర్తిగా ప్రజలకు అందించకుండా కాలయాపన చేస్తుంది ప్రజా వ్యతిరేక విధానాలే ప్రధాన ఎజెండాగా పోరాటం సాగిస్తున్న బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు వాడ వాడానా పల్లె పల్లెల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన మోసపూరిత హామీలను వివరిస్తూ మహిళకు నెలకు 2500 వందలు రూపాయలు సబ్సిడీ గ్యాస్ ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాసం ఎటుపోయినవి అని, అలాగే తులం బంగారం మహిళలకు స్కూటీలు యూరియా కొరత రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న వైఫల్యాన్ని ప్రజలకు వివరించాలి ఈ వైఫల్యపూరిత గ్యారంటీ హామీ పథకాలు ప్రజలకు వివరిస్తూ అలాగే తెలంగాణ తొలి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు బిఆర్ఎస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలు అభివృద్ధి చేసిన కార్యక్రమాల గురించి ప్రజలకు వివరిస్తూ ఇప్పుడు వచ్చిన ఎన్నికలు మన కొరకు ఈ అవకాశాన్ని వదులుకోకుండా స్థానిక ఎన్నికల్లో పార్టీ ఆదేశాలు పాటిస్తూ మండలంలో 25 గ్రామ పంచాయతీలలో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చెయ్యాలి అని కార్యకర్తలను కుడుముల లక్ష్మీనారాయణ కోరారు.

# అక్రమంగా తరలిస్తున్న ఎర్రమట్టి

## ... పట్టించుకోని రెవెన్యూ, పోలీసు అధికారులు

## ... భారీ వాహనాలతో దెబ్బ తింటున్న రోడ్డు



స్టేషన్ ఘన్ పూర్, సెప్టెంబర్ 1 (విజన్ ఆంధ్ర): జనగామ జిల్లా స్టేషన్ ఘన్ పూర్ మండలం తాటికొండ నుండి కొత్తపల్లి గ్రామానికి అర్ధరాత్రి వేళ అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. గ్రామం లోని ఓ ప్రైవేటు భూమికి ఎలాంటి అనుమతి లేకుండా టిప్పర్లలో రాత్రి వేళలో అక్రమంగ ఎర్ర మట్టి తరలిస్తున్నప్పటికీ రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్ అధికారులు పట్టించుకోకపోవడంతో తాటికొండ–కొత్తపెల్లి గ్రామాల మధ్య రోడ్డు దెబ్బతిని గుంతల మయంగా మారిందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా తాటికొండ నుండి కొత్తపెల్లిలోని ఓ ప్రైవేటు వ్యక్తి భూమిలోకి రాత్రి 10 నుంచి తెల్లవారుజామున 3 గంటల వరకు టిప్పర్ల ద్వారా ఎర్రమట్టి తరలిస్తున్నారు. భారీ వాహనాలతో మట్టిని తరలించడంతో రోడ్డంతా గుంతలమయమై వాహనదారులు, ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. మొదట్లో మట్టి తరలింపును అడ్డుకున్న వాళ్లే మట్టి తరలింపుకు సహకరిస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. రెవెన్యూ అధికారుల అనుమతి లేకుండా మట్టిని తరలించవద్దని నిబంధనలు ఉన్నప్పటికీ కొందరు రాజకీయ నాయకుల అండదండలతో మట్టిని తరలిస్తున్నారని ప్రజలు చెప్పుకుంటున్నారు. రోజు రాత్రివేళలో టిప్పర్లు నడుస్తున్నప్పటికీ అధికారులను సంప్రదించగా మాకు టిప్పర్లు ఎక్కడా కనబడడం లేదని అధికారులు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. టిప్పర్లే నడవకపోతే కొత్తపెల్లి గ్రామానికి పక్కనే ఉన్న భూమిలో రెండు ఎకరాల మేర ఎర్ర మట్టి ఎలాపోస్తున్నారని, ఆ మట్టిని ఎక్కడినుంచి తీసుకువచ్చారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎర్రమట్టిని తరలించే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుక

# ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలు మృతి



జహీరాబాద్ సెప్టెంబర్ 01 (విజనఆంధ్ర): కోహిర్ మండలం దిగ్వల్ ప్రభుత్వ పాఠశాల సీనియర్ ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి (48) అనారోగ్యంతో మృతిచెందారు. గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె చికిత్స పొందుతూ కన్నుమూసినట్లు తోటి ఉపాధ్యాయులు తెలిపారు. ఆమె మృతి పట్ల ఎంఇఓ జాకిర్ హుస్సేన్, సహోద్యోగులు తీవ్ర సంతాపం తెలిపారు. స్వస్థలమైన మొగుడంపల్లిలో సోమవారం అంత్యక్రియలు నిర్వహించారు.



## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పాలకమండలి సభ్యుల ఎన్నిక

గద్వాల సెప్టెంబర్ 01 (విజన్ ఆంధ్ర) : 2025 – 2028 మూడు సంవత్సరాలకు గాను జోగులాంబ గద్వాల జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పాలకమండలి సభ్యుల ఎన్నిక, ప్రమాణస్వీకార కార్యక్రమం సోమవారం జిల్లా మహిళా సమాఖ్య భవనం గద్వాల నందు పూర్తి గావించబడినది. జిల్లా సహకార అధికారి, ఎన్నికల అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జోగులంబ గద్వాల జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్‌గా సంగాల అయ్యప్ప రెడ్డి, వైస్ చైర్మన్ గా డిఎండి తాహిర్, ట్రెజరర్ గా ధనలక్ష్మి, రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యులుగా జి రమేష్ ఎన్నికయ్యారు. వీరితోపాటు జిల్లా కార్య నిర్వాహక సభ్యులుగా ఎండి అఫ్సర్ పాషా, కరాటే శ్రీహరి, చాగాపురం లక్ష్మీనారాయణ గౌడ్, బండారి పాల్ సుధాకర్, వరదా రవికుమార్, గంగాధర్ గౌడ్, జయరామయ్య, మోహన్ రావు, అక్బర్ బాషా, నల్లా రెడ్డి ఎన్నికయ్యారు. పాలకమండలి సభ్యులను జిల్లా ఎన్నికల అధికారితో పాటు సభ్యులంతా అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యనిర్వాహక సభ్యులు మాట్లాడుతూ వీరి పదవి కాలంలో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీకి శాశ్వత భవనాన్ని, రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ ను సాధించడానికి కృషి

## పద్మశ్రీ మందకృష్ణ మాదిగను మర్యాదపూర్వకంగా కలిసిన బహుజన సేన నాయకులు



వేములవాడ అర్బన్ సెప్టెంబర్ 1 (విజన్ ఆంధ్ర) : వేములవాడ పట్టణంలో నిర్వహించిన మహా గర్జన సన్నాహక సభకు విచ్చేసిన పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగను బహుజన సేన రాజన్న సిరిసిల్ల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ వికలాంగుల, వృద్ధాప్య, ఒంటరి మహిళల మరియు బీడీ కార్మికుల పెన్షన్ పెంచాలని ఏర్పాటుచేసిన హక్కుల పోరాట సభకు విచ్చేసి అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాటం చేయడం బహుజనులందరికీ స్ఫూర్తిదాయకంగా అన్నారు భారతదేశంలో ఉన్న ప్రజలందరికీ సమాన న్యాయం జరగాలని 30 సంవత్సరాల పాటు వారు సాగించిన పోరాటం మరువలేనిదని, ఎంతోమంది యువతకు ప్రభుత్వం నుండి వచ్చే ఫలితాలు సమానంగా ఉండుటకు వారు చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు అలాగే రాబోయే తరాలకు మార్గదర్శకులుగా మందకృష్ణ మాదిగ నిలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన సేన రాజన్న సిరిసిల్ల అధ్యక్షులు జింక శ్రీధర్, ప్రధాన కార్యదర్శి సాగర్, నేదూరి రాజు, లక్కె దినాకర్, నేదూరి శ్రీకాంత్, అలువాల రాము, ఆరెల్లి రాజు, మల్లారం హరీష్, బహుజన సేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పేరువంచ టూ కుప్పెనుగుంట్ల గ్రామాల మధ్య 7 కోట్లు తో బీటీ రోడ్డు

### - రైతుల చిరకాల కోరిక కు త్వరలో మోక్షం

కల్లూరు,సెప్టెంబర్01(విజన్ ఆంధ్ర) : మండల పరిధిలో పేరువంచ గ్రామం నుండి కుప్పెనుగుంట్ల గ్రామం కలుపుతూ బీటీ రోడ్డు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తరులు జారీ చేసింది. పేరువంచ నుండి కుప్పెనకుంట్ల,7 కోట్లు, పేరువంచ అంబెద్కర్ నగర్ నుండి నారాయణపురం వెళ్లే రోడ్డు కు 2 కోట్ల నిధులు మంజూరు. నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడుతున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి దయానంద్ లకు గ్రామాల రైతులు,నాయకులు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉత్పత్తి ఉత్పాదికతపై సమీక్ష సమావేశం

**- ఆర్జీ-1 ఏరియాలో 114 శాతం బొగ్గు ఉత్పత్తి.**

**-ఆర్జీ-1 జీఎం డి లలిత కుమార్.**

గోదావరిఖని సెప్టెంబర్-01 (విజన్ ఆంధ్ర) రామగుండం ఏరియా-1 జీఎం కార్యాలయంలో సోమవారం జీఎం లలిత్ కుమార్ ఉత్పత్తి ఉత్పాదకత పై సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ...

ఆర్జీ-1 లో ఆగస్టు నెలలో నిర్దేశించిన 2,93,500 టన్నుల బొగ్గు లక్ష్యానికి గాను 3,33,515 టన్నులు ఉత్పత్తి చేసి 114 శాతం సాధించినట్లు జీఎం తెలిపారు. ఈ ఏడాది 31 ఆగస్టు వరకు 18,07,800 టన్నుల వార్షిక లక్ష్యానికి గాను 15,94,014 టన్నులు ఉత్పత్తి చేసి 88 శాతం సాధించినట్లు వివరించారు.

ప్రభావిత గ్రామాలైన సుందిళ్ల, సింగిరెడ్డిపల్లి, లింగాపూర్‌లలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించామని చెప్పారు. మూతబడిన మేడిపల్లి గనిలో దేశంలోనే మొదటి 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ప్లాంట్‌ను 4,000 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్నట్లు తెలిపారు.

ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా ఇప్పటివరకు 1,912 మందికి మెడికల్ ఇన్వాలిడేషన్, 1,648 మందికి కారుణ్య నియామకాలు, 144 మందికి లంసమ్ అమౌంట్, 14 మందికి ఎంఎంసీ సాయం అందజేశామని వివరించారు.



అదేవిధంగా 6,266 మందికి మెడికల్ కార్డులు జారీ చేశామని తెలిపారు.

ఇపి ఆపరేటర్లకు ప్రమోషన్ ప్రక్రియ ప్రారంభించామని, త్వరలోనే ఖాళీలను భర్తీ చేస్తామని జీఎం పేర్కొన్నారు. సమిష్టి కృషితో ఉత్పత్తి లక్ష్యాలను సాధించి సింగరేణి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఉద్యోగులను ఆయన పిలుపునిచ్చారు.

# పారిశుధ్య సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి**

నేలకొండపల్లి సెప్టెంబర్1 విజన్ ఆంధ్ర ప్రతినిధి : గ్రామంలో నెలకొన్న పారిశుధ్య సమస్యలను అధికారులు తక్షణమే పరిష్కరించాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని బోదులబండ గ్రామంలో గ్రామ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిపిఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్థానిక పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అనేక గ్రామాలలో కురుస్తున్న వర్షాలతో పారిశుధ్య సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రోడ్ల వెంట నీళ్లు నిలిచిపోయి, సైడ్ డ్రైన్లలో చెత్తాచెదారం పేరుకుపోవడం, మురుగునీరు నిల్వ ఉండడంతో దోమలు ఈగలకు ఆవాసాలుగా మారుతున్నాయన్నారు. తద్వారా ప్రజలు వైరల్ ఫీవర్, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధుల బారిన పడి అవస్థలు పడుతున్నారన్నారు. అధికారులు తక్షణమే స్పందించి రోడ్ల వెంట శానిటేషన్ పనులు చేపట్టాలని, దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని, వర్షపు నీరు, మురుగునీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. గత అనేక నెలలుగా ఉపాధి హామీ కూలీలకు బిల్లులు



చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తక్షణమే ఉపాధి హామీ పెండింగ్ బిల్లులను చెల్లించాలని, యుద్ధ ప్రాతిపదికన సీజనల్ వ్యాధుల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కట్టెకోల వెంకటేశ్వర్లు, శాఖ కార్యదర్శి కొరదల సీతారాములు, అనంతు ఎల్లయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సహాయక.. మరమ్మతు పనులు వేగవంతం చేయండి

ప్రాజెక్టులు, డిస్ట్రిబ్యూటరీల వారీగా సంఘాలు ఉండేవని సీఎం గుర్తు చేశారు. నీటి వినియోగదారుల సంఘాలకు సంబంధించిన నిబంధనలు పరిశీలించి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి ప్రస్తుత పరిస్థితులకు తగ్గట్లు నూతన ప్రతిపాదనలతో నివేదిక సమర్పించాలని సీఎం ఆదేశించారు. నివేదికపై మంత్రివర్గంలో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని సీఎం తెలిపారు.

తమ ప్రాథమిక అంచనా ప్రకారం రాష్ట్రంలోని 82 మండలాల్లో 2.36 లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని వ్యవసాయ శాఖ అధికారులు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. రెండు రోజుల్లో పూర్తి వివరాలతో సమగ్ర నివేదిక సమర్పిస్తే కేంద్రం దృష్టికి తీసుకెళతామని సీఎం తెలిపారు. నీట మునిగిన సబ్ స్టేషన్ల స్థానంలో అధునాతన సామగ్రి, సామర్థ్యంతో కూడిన సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్కు సీఎం ఆదేశించారు. పురపాలక, పంచాయతీరాజ్, జీహెచ్ఎంసీ పరిధిలో వీధి దీపాల నిర్వహణ, ఏర్పాటుపై సమీక్ష నిర్వహించి పరిష్కారంతో రావాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు సీఎం సూచించారు. చెంగిచర్లతో పాటు జియాగుడ, అంబర్ పేటలోని స్లాటర్ హౌస్లో హలాల్, జట్కా సక్రమంగా జరిగేలా చూడాలని.. అధునాతన యంత్రాలు వాడేలా చూడాలని.. అధికారుల ప్రత్యక్ష పర్యవేక్షణ ఉండాలని, మాంసం విక్రేతలు అన్ని నిబంధనలు పాటించేలా చూడాలని సీఎం ఆదేశించారు. ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, తాగు నీటి సరఫరా, పశు సంవర్ధక శాఖలు సమగ్ర నివేదికలు రూపొందించి రెండు రోజుల్లో అందజేయాలని సీఎం ఆదేశించారు.

రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న నూతన వైద్య కళాశాలలు, నర్సింగ్ కళాశాలలు, ఆసుపత్రుల భవనాల పనులు వేగవంతం చేయడంతో పాటు వాటి ప్రారంభానికి తేదీలు నిర్ణయించాలని ఆ శాఖ కార్యదర్శి క్రిస్టియానా జోంగ్తూని సీఎం ఆదేశించారు. కామారెడ్డి, ఆదిలాబాద్, రాజన్న సిరిసిల్ల, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాల కలెక్టర్లతో సీఎం మాట్లాడి అక్కడి పరిస్థితులపై ఆరా తీశారు. సహాయక పనులు వేగవంతం చేయాలని, పరిహారాలు వెంటనే విడుదల చేయాలని ఆదేశించారు. భారీ వర్షాల సమయంలో 42 ఆపరేషన్లలో పాల్గొని 217 మందిని ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది రక్షించడంపై ముఖ్యమంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సిబ్బందికి మరింత మెరుగైన శిక్షణ, నైపుణ్యాలు అందేలా చూడాలని రాష్ట్ర అగ్నిమాపక, విపత్తు స్పందన, పౌర సహాయక విభాగం డైరెక్టర్ జనరల్ నాగిరెడ్డికి సీఎం సూచించారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ విభాగానికి కావల్సిన అధికారులు, సిబ్బందిని వెంటనే సర్దుబాటు చేయాలని సీఎస్కు సీఎం సూచించారు. అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు అప్రమత్తంగా ఉండడంతో పాటు విపత్తుల సమయంలో తక్షణమే క్షేత్ర స్థాయికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించాలని సీఎం ఆదేశించారు. ప్రస్తుతం వర్షాలకు తీవ్రంగా దెబ్బతిన్న జిల్లాల్లో పనులకు కంటింజెంట్ కింద కలెక్టర్లకు రూ.10 కోట్లు, సాధారణ నష్టం వాటిల్లిన జిల్లా కలెక్టర్లకు రూ.5 కోట్ల చొప్పున నిధులు విడుదల చేస్తామని సీఎం తెలిపారు. వరదల సమయంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు, పశువులు కోల్పోయిన కుటుంబాలకు తక్షణమే పరిహారం విడుదల చేయాలని కలెక్టర్లను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. %సమీక్షలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, జూపల్లి కృష్ణారావు, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకాటి శ్రీహరి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీలు వి.శేషాద్రి, కె.ఎస్.శ్రీనివాసరాజు, సీఎం ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి, సీఎం కార్యదర్శి కె.మాణిక్ రాజ్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, డీజీపీ డాక్టర్ జితేందర్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




# అసంఘటితరంగా కార్మికులు ఈ శ్రమ్ కార్డు కలిగి ఉండాలి

## సహాయ కార్మిక శాఖ అధికారి మహమ్మద్ ఇబ్రహీం జుబేర్ పిలుపు...

బాన్సువాడ సెప్టెంబర్ 1 (విజన్ ఆంధ్ర). అసంఘటిత రంగంగా కార్మికులు అందరూ ఈ శ్రమ కార్డు కలిగ ఉండాలని సహాయ కార్మిక శాఖ అధికారి సోమవారం పిలుపునిచ్చారు. కామారెడ్డి జిల్లా కార్మిక శాఖ పిలుపుమేరకు బాన్సువాడ పట్టణం లో ఈ శ్రమ్ కార్డుపై అవగాహన సదస్సు బాన్సువాడ కార్మిక సహాయ అధికారి మహమ్మద్ ఇబ్రహీం జుబేర్ అసంఘటిత రంగ కార్మికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అసంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికులందరూ భవన నిర్మాణ కార్మికులు ఈ శ్రమ కార్డు తప్పనిసరిగా చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ శ్రమ కార్డు ఉన్న కార్మికుడు ప్రమాదవశాత్తు మరణిస్తే రెండు లక్షల రూపాయలు పరిహారం అందుతుందని కాబట్టి ఈ శ్రమ కార్డు తప్పనిసరిగా కలిగి ఉండాలని ఆయన అన్నారు. ఈ శ్రమ్ కార్డుతో పాటు లేబర్ కార్డు కూడా చేసుకోవాలని కార్మికులకు సూచించారు. ఈ అవగాహన సదస్సులో కార్మిక శాఖ జూనియర్ అసిస్టెంట్ షేక్ దావూద్, బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాస్ రాములు, శివాజీ, ఏ రాజు, నాగు రావు, పుట్టి సాయిలు, గంపల సాయిలు, కొత్త సాయిలు,, రాపర్తి సాయిలు, అంజయ్య, మారుతి, గంగామణి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ విధానం రద్దు చేయాలని ఉద్యోగుల నిరసన




ముత్తారం,సెప్టెంబర్ 01(విజన్ ఆంధ్ర) : ముత్తారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఉద్యోగులు,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశంలో సిపిఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానం కొనసాగించాలని,పాత పెన్షన్ అమలుపై జీవో విడుదల చేయాలని ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.ఈ నిరసనలో ఎంపీడీవో సురేష్,ఎంపీఓ భాస్కర్,
పిఆర్ఏఈ జగదీష్,పంచాయతీ కార్యదర్శులు,జూనియర్ కళాశాల అధ్యాపకులు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గణనాధుడికి ప్రత్యేక పూజలు

మల్కాజిగిరి, సెప్టెంబర్ 1,( విజన్ ఆంధ్ర): జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం లో గుత్తే దారుల సంఘం ఆధ్వర్యంలో లో ఏర్పాటు



చేసిన గణపతి పూజలో గ్రేటర్ కమిషనర్ కర్ణన్, మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ పాల్గొని స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఘనంగా లడ్డు, కండువాల వేలం



కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), సెప్టెంబర్ 1 : పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన వినాయక మంటపం వద్ద లడ్డు, కండువాలు, శాలువల వేలం పాటలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని దేవాలయం చైర్మన్, ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహాసభ మండల మరియు పట్టణ అధ్యక్షులు గంధం కిరణ్ ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు వాస శేఖర్, సంఘం సభ్యులు కలిసి నిర్వహించారు.
భక్తులు ఉత్సాహంగా పోటీ పడి వేలంలో పాల్గొని, గణపయ్యకు అంకితం చేసిన లడ్డూలు, కండువాలు, శాలువలను అధిక మొత్తంలో దక్కించుకున్నారు. ఈ సందర్భంగా మొదటి లడ్డు కలిమిచెర్ల గోపాల్ ?25,116కు, రెండవ లడ్డు గంధం కిరణ్ ప్రసాద్ ?25,116కు దక్కించుకున్నారు. అలాగే వినాయకుడి కండువా బాదం రఘు ?11,116కు, వినాయకుడి శాలువ మాచిపెద్ది వజ్రలింగం ?11,116కు సొంతం చేసుకున్నారు.
ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య అనుబంధ సంఘాల ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణేశుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయక నిమజ్జనం కార్యక్రమం ఘనంగా సాగి భక్తులు "జై వాసవి కన్యకా పరమేశ్వరి మాతకు జేజేలు" అంటూ ఆలయ ప్రాంగణాన్ని మార్మోగించారు.

# కల్వకుర్తిలో ఘనంగా ఎల్ఐసి 69వ వార్షికోత్సవ సంబరాలు

కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), సెప్టెంబర్ 1 : కల్వకుర్తి ఎల్ఐసి కార్యాలయంలో సోమవారం ఎల్ఐసి 69వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ పాల్గొని, ఎల్ఐసి అందిస్తున్న సేవలను ప్రశంసించారు. ఈ వేడుకలో బ్రాంచ్ మేనేజర్ భాస్కర్ రెడ్డి, ఏడిఎం చంద్రశేఖర్, ఏబీమ్, లియాఫీ అధ్యక్షుడు రాంగోపాల్ రెడ్డి, సెక్రటరీ తాళ్ల సురేష్ గౌడ్, స్టాఫ్ సెక్రటరీ లక్ష్మణ చారి, అధ్యక్షులు పాషా, డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీకర్, వీరబాబు, కన్వీనర్ కనుక సత్యనారాయణ, లియాఫీ సీనియర్ నాయకులు తాళ్ల వెంకటయ్య గౌడ్, శేఖర్ రెడ్డి, ఎండి దస్తగిరి, వెంకటయ్య, కొమ్ముగోని శ్రీనయ్య, అల్వాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రొట్టె కృష్ణయ్య, ఆంజనేయులు, అశోక్, బత్తుల శ్రీనివాసులు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో ఎల్ఐసి సేవలు, పాలసీదారులకు అందిస్తున్న ప్రయోజనాలు, సంస్థ అభివృద్ధి వంటి అంశాలపై చర్చించారు. పెద్ద సంఖ్యలో ఎల్ఐసి పాలసీదారులు, స్టాఫ్, ఏజెంట్లు, సబ్ స్టాఫ్ తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలపై బిజేపి ఆద్వర్యంలో ధర్నా..

గోదావరిఖని సెప్టెంబర్-01 (విజన్ ఆంధ్ర) : అంతర్గాం మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం ఎదుట బీజేపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.
రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు, రైతులు, మహిళలు, స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదని బీజేపీ రామగుండం ఇన్చార్జ్ కందుల సంధ్యారాణి కార్యకర్తలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే మాజీ సర్పంచ్లకు పెండింగ్లో ఉన్న బిల్లులు విడుదల చేయాలని, స్థానిక డిమాండ్ మేరకు గొలివాడ మీదుగా గోదావరి వంతెన నిర్మాణం త్వరితగతిన చేపట్టాలని కోరారు.
అలాగే ఎల్లంపల్లి నిర్వాసితులకు తక్షణ నష్టపరిహారం చెల్లించాలని, రైతులకు యూరియా ఎరువులు సమయానికి అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు స్థానిక ఎమ్మెల్యే ఎల్పీజ బాధితులకు ఇచ్చిన హామీని అమలు చేయకపోవడంపై తీవ్రంగా విమర్శించారు. బాధితులకు త్వరగా న్యాయం చేయాలని స్పష్టం చేశారు.
తరువాత బీజేపీ నాయకులు ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేసి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.
ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేర్గు నరేష్ , ఊరగొండ అపర్ణ మరియు నాయకులు కుడుముల సంజీవ్, సిలువేరు అంజి,సంతోష్,గంగరాజు,శనివారం నాగరాజు,సుధమల్ల రమేష్,మాదరాబోయిన రాకేష్,ఆలకుంట మహేష్,కందుల సంతోష్,కొల్లూరి లక్ష్మణ్,ఆలకుంట మల్లేష్,బాలసాని సత్యం గౌడ్, ఆవుల విజయ్ పాల్, తమ్మనవేని మల్లేష్ యాదవ్, లాగిశెట్టి తిరుపతి, బొబ్బిలి రాము, సత్యం గౌడ్, మీడివెల్లి అంజి, మీడివెల్లి ప్రసాద్, మీడివేల్లి శ్రీకాంత్, నండి సాయి, సత్తయ్య,రంగా సాయి, ఆకుతోట సురేష్, ఆకుల హరీష్, సామాల అభి, మెండే అనిల్, మాడ ప్రభాకర్ రెడ్డితదితరులు పాల్గొన్నారు...

# భారీ వర్షాల దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలి- సబ్ కలెక్టర్ కిరణ్మయి

బాన్సువాడ సెప్టెంబర్ 1 (విజన్ ఆంధ్ర). సెప్టెంబర్ 1, 2 వ తేదీ నుండి జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని బాన్సువాడ డివిజన్ లోని అధికారులంతా అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త తీసుకోవాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ డా: కిరణ్మయి కొప్పిశెట్టి, ఐ.ఎ.ఎస్. అధికారులను సోమవారం ఆదేశించారు. ఇప్పటికే బాన్సువాడ డివిజన్ లో అధిక వర్షాల వలన కలిగిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అధిక వర్షపాతం కురిస్తే గ్రామస్థాయి నుండి డివిజన్ స్థాయి వరకు అధికారులు క్షేత్రస్థాయిలో చురుగ్గా వ్యవహరించి ముంపునకు గురయ్యే ప్రాంతాలు, అధికంగా ఓవర్ ఫ్లో అయ్యే ప్రాజెక్టులు, చెరువులు, ప్రమాదకరం గా ప్రవహించే వాగులు, వంకలు, తడిచిపోయిన పాత ఇండ్లు, భవనాలు, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాలు తదితర అన్ని ప్రాంతాలను గుర్తించి ముందస్తుగా ప్రజలను అప్రమత్తం చేసి డివిజన్ లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని, అదేవిధంగా గ్రామాలు, మండలాలు మున్సిపాలిటీల వారిగా ఎప్పటికప్పుడు పరిస్థితులను డివిజన్ / జిల్లా స్థాయిలో తెలియజేయాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి జిల్లా అధికార యంత్రాంగానికి సహకరించాలని సూచించారు. చేపల వేటకు వెళ్ళేవారు, పశువుల గొర్రెల కాపరులు నీటి పరివాహక ప్రాంతాలలో అధికారుల సూచనల మేరకు తగు జాగ్రత్తలు తీసుకోవాల్సింది గా సూచించడమైనది.



## మాజీ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డిని పరామర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్,సెప్టెంబర్ 01(విజన్ ఆంధ్ర): ఉప్పల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి తండ్రి చంద్రారెడ్డి మృతి చెందిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనకు పెద్దపీఠం

- మల్లాపూర్ డివిజన్ పరిధిలో మౌలిక కల్పనకు పెద్దపీట చేస్తున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మణ్ రెడ్డి



ఉప్పల్, సెప్టెంబర్ 01(విజన్ ఆంధ్ర): ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ డివిజన్ పరిధిలోని బాబానగర్ కాలనీ, 9.5 లక్షల రూపాయలతో గ్రీన్ హిల్స్ కాలనీలో 13 లక్షల రూపాయలతో భూగర్భ డ్రైనేజీ అభివృద్ధి పనుల శంకుస్థాపన పనులకు స్థానిక కార్పొరేటర్ పన్నాల తో కలిసి దేవేందర్ రెడ్డి తో కలసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, తాగునీటి లైన్లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. దశల వారీగా డివిజన్ ను అభివృద్ధి చేస్తాం మని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ కమిషనర్ నీ కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే



ఉప్పల్ సెప్టెంబర్ 01(విజన్ ఆంధ్ర): జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్ ని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే శ్రీ బండారి లక్ష్మారెడ్డి మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని కాలనీలల్లో సీసీ రోడ్లు, కొరకు కావాల్సిన నిధులు మంజూరు చేయాలని వినతిపత్రాన్ని అందజేశారు.

## రంగదాంపల్లి ఎక్స్ రోడ్ లో సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బి.ఆర్.ఎస్ శ్రేణులు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 1 (విజన్ ఆంధ్ర) సిద్దిపేట జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి హరీష్ రావు నియోజకవర్గం కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకమైన కార్యకలాపాలు చేస్తుండడం గత కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నుండి ప్రతిపక్షంలో ఉండి ప్రజల సేవ చేస్తాను అన్నట్లుగానే సిద్దిపేట జిల్లా కేంద్రంతో పాటుగా రూరల్ అర్బన్ ఏరియాలో ఏదో ఒక కార్యక్రమాన్ని చేయడం మనకు అద్దం పట్టినట్టుగా కనబడుతుంది. సిద్దిపేట జిల్లా కేంద్రంలో ప్రభుత్వ వ్యతిరేకత డి అంటే డి అన్నట్టుగా టిఆర్ఎస్ శ్రేణులు ఈరోజు రంగాధంపల్లి చౌరస్తా వద్ద సిఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేసిన బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులుకరీంనగర్ హైదరాబాద్ రహదారి పై రాస్తా రోకో చేస్తున్న బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు.కెసిఆర్ హరీష్ రావు ల పై సిబిఐ విచారణ చేపట్టడం పై మండి పడుతున్న బి ఆర్ ఎస్ శ్రేణులు.



# రాయిగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు

### కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై చేరికలు



నేలకొండపల్లి సెప్టెంబర్ 1 విజన్ ఆంధ్ర ప్రతినిధి : నేలకొండపల్లి మండల పరిధిలోని రాయగూడెం గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ నుంచి దాదాపు40 కుటుంబాల వారు నంబూరి రామారావు. నేలకొండపల్లి మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు కొర్లకుంట నాగేశ్వరరావుల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో ఖమ్మం క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీలోకి వచ్చినవారికి దయాకర్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో పాటు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేస్తున్న అభివృద్ధి చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షితులవుతున్నారన్నారని..ఇందిరమ్మ ప్రభుత్వం లో పేద ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని ఆయన చెప్పారు.రైతులకు రెండు లక్షల రుణమాఫీ,మహిళలకు ఉచిత బస్సు,నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాస్ పథకం కింద లోన్లు లాంటి అనేక పథకాలు అమలు చేస్తుందని ఆయన అన్నారు. పార్టీలోకి వచ్చిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తామని ఆయన చెప్పారు.పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేస్తున్న అభివృద్ధి తో రానున్న రోజుల్లో బి ఆర్ ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు ఉంటాయని ఆయన చెప్పారు.స్థానిక ఎన్నికల్లో అందరూ కలిసి పనిచేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు కృషి చేయాలని ఆయన వారికి పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు. కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు, గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నవరాత్రులు ఉత్సవాలలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన ఏనుగు సత్యం బాబు



కల్లూరు, సెప్టెంబర్ 01(విజన్ ఆంధ్ర) : మండల పరిధి లింగాల గ్రామ పంచాయితీ నందు, ఆగస్టు 31ఆదివారం వినాయక నవరాత్రుల సందర్భంగా భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం నిర్వహించిన కల్లూరు మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏనుగు సత్యం బాబు. ఆదివారం జరిగిన అన్న దాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కల్లూరు ఎస్సై డి హరిత గారు పాల్గొని వినాయక మహారాజు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ మరియు నాయకుల ఆధ్వర్యంలో ఆమెకు సన్మానం నిర్వహించడం జరిగింది. అనంతరం భక్తులకు ఎస్సై డి హరిత స్వయంగా అన్నప్రసాదం అందించారు. ఈ సందర్భంగా మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏనుగు సత్యం బాబు మాట్లాడుతూ, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని స్వామివారి ప్రార్థించారు. "నేటి సమాజంలో భగవద్భక్తితో పాటు సమాజ సేవ కూడా సమానంగా అవసరమైందని" మండలం లో పలు గ్రామ లలో అన్నదానం కార్యక్రమానికి సహాయం అందించడం జరిగింది అని అయన అన్నారు. వినాయక నవరాత్రుల సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అని ప్రజలు ప్రశంసించారు. ఈ కార్యక్రమం లో దేవరపల్లి వెంకటేశ్వర్ రావు, దేవరపల్లి మంగపతి రావు, తక్కెళ్ళ పాటి ప్రసాద్, మద్దినేని గోపాల్ రావు, తాళ్ల వెంకటేశ్వర్లు, మేకల సురేష్, మోహన్ రావు, దేవరపల్లి శ్రీనివాస్ రావు,మాట్టూరి రామారావు, మాట్టూరి వెంకటరావు,కమిటీ సభ్యులు, భక్తులు,స్థానిక పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రేపటినుంచిసొసైటీ కేంద్రాల్లో రైతులకు యూరియా పంపిణీ

**ప్రస్తుత సోసైటీలతో పాటు కొత్తగా ఏర్పాటు చేసిన సబ్ సెంటర్ల నుంచి కూడా పంపిణీ**

**నేలకొండపల్లిమండలవ్యవసాయశాఖఅధికారి రాధ**



నేలకొండపల్లి సెప్టెంబర్1విజన్ఆంధ్రప్రతినిధి : సెప్టెంబర్ 3వ తేదీ బుధవారం నుండి నేలకొండపల్లి మండలంలోని రైతులందరికీ యూరియా పంపిణీ చేయనున్నట్లు నేలకొండపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారిరాధ చెప్పారు. నేలకొండపల్లి మండలంలో ఉన్నప్రస్తుత సొసైటీలైన మోటాపురం. రాజేశ్వరపురం,ముజ్జుగూడెం, నాచేపల్లి, నేలకొండపల్లి చెన్నారం,రామచంద్రాపురం,అప్పల నరసింహపురం, చెరువు మాదారం,మంగాపురం తండా, పైనంపల్లి, బోదులబండ, మండ్రాజుపల్లిలతో పాటు కొత్తగా ఏర్పాటు చేసిన సొసైటీ సబ్ సెంటర్ల నుండి యూరియా పంపిణీ చేయనున్నట్లు రాధ చెప్పారు.రైతులు యూరియా కోసం వచ్చేటప్పుడు పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్. ఆధార్ కార్డు జిరాక్స్. వెంట తెచ్చుకోవాలని భూమి ఉన్న రైతు వచ్చినట్లయితే ఈపాస్ మిషన్లో వేలిముద్ర ద్వారా యూరియా ఇవ్వటం జరుగుతుందని ఆమె చెప్పారు. ఒకవేళ రైతు రాలేని పక్షంలో కుటుంబ సభ్యులను పంపిస్తే వారి మొబైల్ కి వచ్చే ఓటీపీని వెంటనే చెప్పే విధంగా చూసుకోవాలని.వారి మొబైల్ నైనా ఇచ్చి పంపించాలని రాధ చెప్పారు. రైతులు కచ్చితంగా గుర్తించవలసిన విషయం ఆయా గ్రామాల రైతులు కచ్చితంగా సూచించబడిన సెంటర్ వద్ద మాత్రమే యూరియాను తీసుకోవాలని వేరే సెంటర్ కి వెళ్తే యూరియా ఇవ్వరని ఈ విషయాన్ని రైతులు గమనించాలని ఆమె చెప్పారు.ఆమెచెప్పారు.

1).మోటాపురం సెంటర్ లోమోటాపురం. శంకరగిరితండా గ్రామపంచాయతీలకు సంబంధించిన రైతులు మాత్రమే తీసుకోవాలని చెప్పారు. 2).రాజేశ్వరపురం సెంటర్ లోరాజేశ్వరపురం. అమ్మగూడెం గ్రామపంచాయతీ రైతులకు మాత్రమే యూరియా తీసుకోవాలని చెప్పారు. 3).గువ్వలగూడెం సెంటర్ లో గువ్వలగూడెం, ఆరెగూడెం. ఆచర్లగూడెం. గ్రామపంచాయతీ రైతుల కు మాత్రమే యూరియా పంపిణీ చేస్తారని చెప్పారు. 4).ముజ్జుగూడెంసెంటర్లో ముజ్జు గూడెంగ్రామ రైతులకు మాత్రమే యూరియా సరఫరా చేస్తారని రాధ చెప్పారు. 5).నాచేవల్లి సెంటర్లో. నాచేపల్లి.చందాపురం గ్రామ రైతులకు. 6).నేలకొండపల్లి సెంటర్ లోనేలకొండపల్లి, భైరవునిపల్లి, సదాశివపురం, అనాసాగరం, అజయ్ తండా,కొత్త కొత్తూరు, తిరుమలాపురం. సింగారెడ్డి పాలెం గ్రామ రైతులకు మాత్రమే యూరియా సరఫరా చేస్తారని రాధ చెప్పారు. 7). చెన్నారం సొసైటీలోచెన్నారం గ్రామ రైతులకు

8).రామచంద్రాపురం సొసైటీలో రామచంద్రాపురం. సుర్దేపల్లి గ్రామ రైతులకు. 9).బుద్దారం సెంటర్లో బుద్దారం,కొంగర,కట్టుకాచారం గ్రామ రైతులకు. 10). అప్పలనరసింహాపురం సెంటర్లో అప్పల నరసింహాపురం. రాయిగూడెం గ్రామ రైతులకు 11).చెరువుమాదారం సెంటర్ లో చెరువుమాదారం. రాజారాంపేట గ్రామ రైతులకు. 12).మంగాపురం తండా సెంటర్ లోమంగాపురం తండా గ్రామ రైతులకు. 13).పైనంపల్లి సెంటర్ లో పైనంపల్లి గ్రామ రైతులకు. 14).బోదులబండ సెంటర్ లో బోదులబండ, కోరట్లగూడెం, కోనాయగూడెం గ్రామ రైతులకు. 15).మండ్రాజుపల్లి సెంటర్ లో మండ్రాజుపల్లి. మండ్రాజుపల్లి కొత్తూరు గ్రామ రైతుల కు యూరియా పంపిణీ చేయబడుతుందని రాధ చెప్పారు.రైతులు పైన సూచించిన విధంగా ఆయా సెంటర్ ల నందు మాత్రమే రైతులకు యూరియా సరఫరా చేస్తారని.రైతులంతా ఈ విషయాన్ని గమనించి తమ గ్రామానికి కేటాయించిన సెంటర్లో మాత్రమే యూరియా తీసుకోవాలని ఆమె సూచించారు. రైతుల సౌకర్యార్థమే సబ్ సెంటర్ ను ఏర్పాటు చేశామని ఆమె చెప్పారు.

# బీసీ బిల్లు ఆమోదం చారిత్రాత్మక విజయం

## బీసీలకున్యాయంచేసేది కాంగ్రెస్ ప్రభుత్వమే నేలకొండపల్లిమండలకాంగ్రెస్ పార్టీనాయకుడు ప్రముఖ న్యాయవాది దేవరశెట్టి రాము



నేలకొండపల్లి సెప్టెంబర్1విజన్ ఆంధ్ర ప్రతినిధి : పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లును తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించడంపై నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు ప్రముఖ న్యాయవాది దేవరశెట్టిరాము హర్షం వ్యక్తం చేశారు. సోమవారం నేలకొండపల్లిలో ఆయన విజన్ ఆంధ్ర ప్రతినిధులతో మాట్లాడుతూ.కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, అధికారం లోకి వచ్చిన తర్వాత ఆ హామీని నెరవేర్చే దిశగా అడుగులు వేసిందని రాము చెప్పారు.శాసనసభలో బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందటం పట్లబీసీలకు న్యాయం చేసే దిశగా కాంగ్రెస్ ముందుకు వెళుంటేబీఆర్ఎస్, అడ్డుకునే ప్రయత్నం చేస్తుందని ఆయన ఆరోపించారు.గతంలో బీసీ బిల్లు ఆర్డినెన్సును అడ్డుకున్నాయని రాముఆరోపించారు. అసలైన న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యమని, బిజెపి మాత్రం కోడిగుడ్డు మీద ఈకలు పీకే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు.బీసీ బిల్లు ఆర్డినెన్స్ గవర్నర్ ఆమోదం తెలపకుండా బీఆర్ఎస్ అడ్డుకుందని, దీంతో రాష్ట్రపతి దగ్గర అలాగే పెండింగ్లో ఉందని అన్నారు. పంచాయతీరాజ్ చట్ట సవరణకు అసెంబ్లీ ఆమోదం తో బీసీలకు రిజర్వేషన్లు కల్పించడం యావత్ తెలంగాణ రాష్ట్ర బీసీలు హర్షించే విషయమని ఆయన చెప్పారు.పనిచేసే ప్రభుత్వం కాళ్లల్లో కట్టెలు పెట్టకుండా బీసీలకు న్యాయం చేసే అంశంలో బిజెపి బీఆర్ఎస్ తమతో కలిసి రావాలని కోరారు. బీసీల మీద చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ కు అండగా నిలవాలని అన్నారు. బీసీల నోటికాడి ముద్ద లాక్కునే ప్రయత్నం చేయొద్దని భవిష్యత్ తరాలు క్షమించమన్నారు.

## నేలకొండపల్లిలో108రకాలప్రసాదాలతోగణనాథుడికి పూజ



నేలకొండపల్లి సెప్టెంబర్1విజన్ ఆంధ్ర ప్రతినిధి : నేలకొండపల్లిలోని ఆంజనేయస్వామిఆలయంలో కొలువుదీరినవినాయకుడికిగణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదో రోజు 108 రకాల నైవేద్యాలను సమర్పించారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంభక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి తరలివచ్చి గణనాథుడిని దర్శించుకున్నారు.
అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.
ఈకార్యక్రమంలోఆలయపూజారి,మధుసూదనాచార్యులు,ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గ్రామాలలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది

### .. స్థానిక సమస్యలు పరిష్కరించాలని తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా, సీపీఎం.....




నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రతినిధి సెప్టెంబర్01(విజన్ ఆంధ్ర)బీ మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను పరిష్కరించాలని సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులకు మండల కార్యదర్శి కందుకూరి కోటేశ్ మాట్లాడుతూ ఆగస్టు 15 నుండి 31 వరకు గ్రామాలలో స్థానిక సమస్యలపై సర్వేలు నిర్వహించామని తెలిపారు.గ్రామాలలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా తయారైందని, ప్రత్యేక అధికారుల పాలనలో మురికి కాలు కూడా శుభ్రం చేయడానికి నిధులు లేవు అంటున్నారని, కొద్దిపాటి వర్షానికి బజార్లు అన్ని బురద మయమై ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.దీని ద్వారా దుర్వాసన వచ్చి దోమలకు నిలయంగా మారాయి అని డ్రైనేజీ కూడికలు తీసి అవసరమైనచోట కొత్త డ్రైనేజీలను ఏర్పాటు చేయాలని,విష జ్వరాలు బారిన ప్రజలు పడకుండా కాపాడాలని,గ్రామాలలో దోమల మందులు పిచికారి చేయాలని వారన్నారు.గ్రామాలలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాలేదని, ఇంటి స్థలాలు లేక సొంత ఇంటి కోసం అనేకమంది పేదలు ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు.గ్రామాలలో పేదల కోసం గతంలో ప్రభుత్వం కొనుగోలు చేసి పంపిణీ చేయకుండా ఉన్న స్థలాలను వెంటనే లబ్ధిదారులకు అందించాలని,అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, అర్హులైన వారికి పెన్షన్లు మంజూరు చేసి, ప్రభుత్వం ప్రకటించిన విధంగా పెన్షన్లను 4000 రూపాయలు పెంచే అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గ్రామాలకు వెళ్లే అంతర్గత రోడ్లు అధ్వానంగా తయారయ్యాయని వాటికి వెంటనే మరమ్మత్తులు చేసి ప్రజా రవాణా లను సౌకర్యవంతం చేయాలని, వర్షాలకు కొట్టుకుపోయిన బ్రిడ్జిలను యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటినీ తక్షణమే పరిష్కారం చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు,నల్లబోతు సోమయ్య మలికంటి చంద్రశేఖర్,కోదండ చరణ్ రాజు,కుంచెం శేఖర్,తోటపల్లి బాల నారాయణ,ముత్యాల కేశవులు,వెంపటి మహేష్,ఫాలోజు సుదర్శన్,పరిపూర్ణ చారి,షేక్ లాల్ మహ్మద్,రాం మల్లయ్య,కొండేటి వెంకటయ్య,ఇరుగంటి శ్రీను,ఇంజమూరి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# హెచ్.ఎం.ఎ.టి.లో డా. గౌరీబాయి కీర్తనే స్మారక ఉపన్యాసం




హైదరాబాద్ (విజన్ ఆంధ్ర) సెప్టెంబర్ 01 :హిమాయత్ నగర్, హెూమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో శ్రీ కందుల వెంకట నర్సింగ రావు, శ్రీమతి మాణిక్యం స్మారక ప్రసంగం మరియు ప్రముఖ పిడియాట్రీ షియన్ డా.గౌరీబాయి కీర్తనే స్మారక ఉపన్యాసం స్థానిక జూపల్లి బాలమ్మ ఆడిటోరియం లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి గోవా నుండి వచ్చిన ప్రముఖ హెూమియో వైద్య నిపుణుడు డా.అశోక్ బోర్కర్ , హెూమియోపతిలో దీర్ఘ కాలిక వ్యాధులు, ఆటో ఇమ్యూన్ వ్యాధులు , క్లిష్ట మైన వ్యాధులకు చికిత్స , నిర్వహణ గురించి విపులంగా చర్చించారు. హెచ్.ఎం. ఎ.టి. అధ్యక్షుడు డా. కె. గోపాలకృష్ణ స్వాగతోపన్యాసం చేయగా , ప్రధాన కార్యదర్శి డా జి. దుర్గాప్రసాద్ రావు అసోసియేషన్ లో అందిస్తున్న వైద్య సేవల గురించి ప్రసంగించారు.డా. బోర్కర్ ప్రసంగంలో అడ్వాన్స్డ్ పాథాలజికల్ కండిషన్స్‌లో హెూమియోపతి చికిత్స , నిర్వహణ పై తనకున్న అపార అనుభవాన్ని తెలియజేశారు. పి.సి.ఒ.డి , థైరాయిడ్ డయాబెటిస్, పైలో నెఫ్రైటిస్, ఎ వాస్క్యూలర్ నెక్రోసిస్ ఆఫ్ ది హిప్, హెపాటిక్ ఎన్సిఫలోపతి, క్యాన్సర్ మున్నగు సంక్లిష్టమైన కేసులల్లో హెూమియోపతి చికిత్సతో మెరుగైన ఫలితాలను సాధించడం గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో డా. బోర్కర్ కూతురు డా.సిమ్రాన్ అశోక్ బోర్కర్ , స్పాన్సర్ , డా. కె. యస్. గుప్త , హెచ్. ఎం. ఎ. టి ఉపాధ్యక్షుడు డా. ఆనంద్ రావు మెంగ్జి, డా.గణేష్ ఆచారి ఇతర గవర్నింగ్ సభ్యులు, టెక్నికల్ అడ్వైజర్ డా.సి.వి. స్వామి ,సంయుక్త కార్యదర్శులు డా. రఘురాం, డా.అన్నపూర్ణ మంత ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. కె. చాముండేశ్వరి నగరానికి చెందిన హెూమియో ప్రాక్టీషనర్స్, హెూమియో కాలేజీల ప్రొఫెసర్స్ ,పోస్ట్ గ్రాడ్యుయేట్ స్కాలర్లు , హెూమియో వైద్య విద్యార్థులు హాజరు అయ్యారు.

# లంబాడి జేఏసీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా..... భూక్య గోపాల్ సింగ్



మంచిర్యాల సెప్టెంబర్ 1( విజన్ ఆంధ్ర) ఉమ్మడి ఆదిలాబాద్ లంబాడి జేఏసీ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సమావేశంలో మంచిర్యాల జిల్లా నూతన అధ్యక్షులుగా గోపాల్ సింగ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లంబాడి జేఏసీ అధ్యక్షులు నరేష్ జాదవ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా నరేష్ జాదవ్ మాట్లాడుతూ లంబాడీలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాడుతూనే ఉంటామని ఎవరైనా లంబాడీల జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు లంబాడీలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో నూతన కమిటీలు ఏర్పాటు చేస్తూ వారి బలోపేతనానికి కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు నూతన అధ్యక్షునిగా ఎన్నికైన గోపాల్ సింగ్ మాట్లాడుతూ నన్ను మంచిర్యాల జిల్లా లంబాడీ జేఏసీగా ఎన్నుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నాకు ఇచ్చినటువంటి బాధ్యతను లంబాడీల అభివృద్ధి కొరకు ముందుండి పోరాడుతానని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. సమావేశ అనంతరం మంచిర్యాల జిల్లా పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు గౌరవ అధ్యక్షులుగా అజ్మీర రాజు నాయక్ ,తేజావత్ రాంబాబు ఉపాధ్యక్షులుగా గుగులోత్ రవి నాయక్ , భూక్య అమర్ సింగ్ ప్రధాన ప్రధాన కార్యదర్శిగా బానావత్ రాములు నాయక్ కార్యదర్శిగా జాదవ్ గజానంద్ , భూక్య చందు సంస్కృత కార్యదర్శిగా తేజావత్ రామకృష్ణ నాయక్ కోశాధికారిగా బానావత్ వినోద్ కుమార్ సలహాదారులుగా అజ్మీర భీమ్లాల్ నాయక్, లౌద్య సురేష్ నాయక్ లావుడా పున్నం ను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లంబాడి జేఏసీ కార్యదర్శి బానావత్ రామారావు బానావత్ జగన్ నాయక్ (వకీల్ సాబ్) ఉమ్మడి జిల్లా లంబాడి జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు మెరుగైన వైద్య సేవలందిస్తుంది: ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్: విజన్ ఆంధ్ర. సెప్టెంబర్ 01. అనారోగ్యానికి గురైన పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి మెరుగైన వైద్య సేవలు అందిస్తుందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. చైతన్యపురి డివిజన్ భవాని నగర్ కు చెందిన తిరుమల మైథిలి గుండెకు సంబంధించిన అనారోగ్యానికి చికిత్స నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ద్వారా దరఖాస్తు చేశారు. మంజూరైన2 లక్షల 50వేల రూపాయల అనుమతి పత్రాన్ని మైథిలి కుటుంబ సభ్యులకు సోమవారం కార్యాలయంలో అందజేశారు. పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు పొందేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి తోడ్పడుతుందని అన్నారు...



## కాణిపాకంలో కళాశాల ఊరేగింపులో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ దంపతులు

చిత్తూరు, ఆగస్టు 31 ( విజన్ ఆంధ్ర ) : కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం జరిగిన కమ్మ వంశస్థుల శేష వాహన సేవ, కళశాల ఊరేగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కుమార్తె దీపా వెంకట్ తో కలిసి కలశాలతో ఊరేగింపు నిర్వహించి, ఆలయంలో జరిగిన అభిషేక సేవలో పాల్గొన్నారు. శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకున్నారు.

## మూషిక వాహనంపై పురవీధులలో భక్తులకు దర్శనమిచ్చిన వినాయకుడు



కాణిపాకం, ఆగస్టు 31 ( విజన్ ఆంధ్ర ): స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కాణిపాకం
శ్రీ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈరోజు శనివారం నాల్గవ రోజున రాత్రి మూషిక వాహన సేవ సందర్భంగా శ్రీ స్వామి వారిని కాణిపాకం పురవీధుల్లో వైభవంగా విఘ్న వినాయకుడు విహరించారు, ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణాసారిక, దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్, ఏఎస్పీ రాజశేఖర్ రాజు, మూషిక వాహనం ఉభయదారులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రాయింగ్ పోటీలు.. ఎమ్మెల్యే గురజాల ఏ బొమ్మ గీశారో తెలుసా..!

చిత్తూరు, ఆగస్టు 31 ( విజన్ ఆంధ్ర ): లెర్న్ ఎక్స్ ఆర్ట్ కార్నివల్ – 2025 కార్యక్రమంలో భాగంగా ఆదివారం పీవీకేన్ కళాశాల ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డ్రాయింగ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు గీస్తున్న చిత్రాలను ఆసక్తిగా తిలకించి ఉత్సాహపరిచారు. విద్యార్థుల ఉత్సాహం చూసి ఎమ్మెల్యే స్వయంగా పెన్సిల్ పట్టి డ్రాయింగ్ వేశారు. తమ పార్టీ సింబల్ అయిన సైకిల్ బొమ్మను గీసి నిర్వాహకులకు అందించారు. చదువుకునే రోజుల్లో పెద్దగా డ్రాయింగ్ వేయలేదని.. ఇప్పుడు పార్టీ సింబల్ బొమ్మ వేశాను.. అందరితో పాటే ఈ బొమ్మకు మార్కులు ఇవ్వాలన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులు ఉత్సాహపరిచే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థుల్లో దాగిన సృజనాత్మకతను వెలికితీస్తూ మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, ప్రముఖులు సౌమ్యారెడ్డి, లెర్న్ ఎక్స్ ఆర్ట్ కార్నివల్ – 2025 నిర్వాహకులు పాల్గొన్నారు.




# పెన్షన్ల పైన వదంతులు నమ్మదండి

చిత్తూరు, ఆగస్టు 31 ( విజన్ ఆంధ్ర ) : పెన్షన్లు పెద్ద ఎత్తున తొలగిస్తున్నారని కొందరు వైసీపీ నాయకులు చేస్తున్న ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు అందిస్తున్నామని.. రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల మందికి పెన్షన్ అందిస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరికి పెన్షన్ అందిస్తున్నామని

చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, తవణంపల్లి మండలం జొన్న గురుకుల గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం లో అన్నారు. స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీలో భాగంగా పలువురు గ్రామస్తులకి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా అర్హులైన ఎవరికి కూడా పెన్షన్ తొలగించడం లేదు అని ఈ సందర్భంగా టిడిపి నాయకులు గట్టి హామీ ఇచ్చారు. కొందరు పనిపాటా లేని వారు చేస్తున్న ప్రచారాన్ని నమ్మవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మధు యాదవ్,

**స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో సప్తగిరి ప్రసాద్,**



తెలుగు యువత నియోజకవర్గ నాయకుడు వినోద్ కుమార్, రేషన్ డీలర్ సుబ్బారెడ్డి, వీఆర్వో ప్రకాష్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్టలో బైక్ దొంగల గ్యాంగ్ అరెస్ట్

### 22 బైకులు స్వాధీనం - రూ. 42 లక్షల విలువైన ఆస్తి రికవరీ

జగద్గిరిగుట్ట, ఆగస్టు 30 (విజన్ ఆంధ్ర ): సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని జగద్గిరిగుట్ట పోలీసులు ఆటోమొబైల్ దొంగల గ్యాంగ్‌ను అరెస్ట్ చేసి 22 విలాసవంతమైన మోటార్‌సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. దొంగల ముఠా వద్ద స్వాధీనం చేసుకున్న మొత్తం బైకుల విలువ సుమారు రూ. 42 లక్షలుగా అంచనా వేశారు. ఆగస్టు 24న రాత్రి జగద్గిరిగుట్టలోని ఒక వైన్‌షాప్ వద్ద పార్క్ చేసిన కెటిఎమ్ డ్యూక్ 250 బైక్ దొంగతనం కావడంతో బాధితుడు గఫూర్ రాజా (35), సాఫ్ట్‌వేర్ ఉద్యోగి, ఫిర్యాదు చేశాడు. దీని ఆధారంగా పోలీసులు క్రైమ్ నెం. 878/2025 %ఖ/o 305(డీ) దీమీ% కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ దర్యాప్తు లో భాగంగా పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా నెంబర్‌ప్లేట్ లేకుండా బైక్ పై అనుమానంగా వెళ్తున్న గొల్లపల్లి శ్రీధర్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతన్ని విచారించగా విచారణలో అతను తనతో పాటు ముగ్గురు సహచరులు కలిసి కేపీహెచ్‌బీ, బోరబండ, అల్లాపూర్ ప్రాంతాల్లో పలు బైకులు దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడు. దొంగతనం చేసిన బైకులను గుంటూరు జిల్లాకు చెందిన వ్యాపారి షేక్ నాగూర్ వాలికి విక్రయించినట్లు అంగీకరించాడు. నిందితుల వివరాలుబీ జగిత్యాల జిల్లా కు చెందిన గొల్లపల్లి శ్రీధర్ (26), వృత్తి ఎలక్ట్రీషియన్, తూర్పుగోదావరి జిల్లాకు చెందిన మిడ్ డే వీర కౌశిక్ గౌడ్ (21), కట్ట మణికంఠ (20), ఇద్దరు ఏసి టెక్నీషియన్ లు, కాకినాడ జిల్లాకు చెందిన గుత్తుల శ్రీనివాస్ (28), వృత్తి ఏసి టెక్నీషియన్, గుంటూరు జిల్లాకు చెందిన షేక్ నాగూర్ వాలి (25) వృత్తి వ్యాపారం వారి వద్ద నుండి స్వాధీనం చేసుకున్న వాహనాలు కేపీహెచ్‌బీ పీఎస్ పరిధి లో %–% 8 బైకులు, అల్లాపూర్ పీఎస్ %–% 1 బైక్, బోరబండ పీఎస్ %–% 1 బైక్, జగద్గిరిగుట్ట పీఎస్ %–% 2 బైకులు, బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ 106 %–% 10 బైకులు ఉన్నాయి. స్వాధీనం చేసిన వాహనాల్లో కెటిఎమ్ డ్యూక్, రాయల్ ఎన్‌ఫీల్డ్, పల్సర్, యమహా %=%15, హొండా యూనికాన్ వంటి ప్రముఖ మోడళ్ల వాహనాలు ఉన్నాయి . ఈ కేసును బాలానగర్ డీసీపీ కె. సురేశ్ కుమార్ పర్యవేక్షణలో, ఏసీపీ పి. నరేష్ రెడ్డి, ఎస్హెచ్ఓ కె. నర్సింహా, డిఐ పి. నరేంద్ర రెడ్డి మార్గదర్శకత్వంలో జగద్గిరిగుట్ట పోలీసుల క్రైమ్ టీం సమర్థవంతంగా దర్యాప్తు చేపట్టి విజయవంతంగా అమలు చేసింది. వాహన దొంగలపై పోలీసులు ప్రదర్శించిన చాకచక్యం పట్ల ఉన్నత అధికారులు ప్రశంసలు కురిపించారు.

# గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం

### -సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఘటన

కుత్బుల్లాపూర్ ఆగస్టు 30 (విజన్ ఆంధ్ర)బీ మేడ్చల్ జిల్లా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సూరారం పోలీస్ స్టేషన్ ప్రాంతంలో శనివారం ఉదయం విషాదకర సంఘటన చోటుచేసుకుంది. నారాయణ హాస్పిటల్ ముందు ఉన్న శక్తి కాంప్లెక్స్‌లో గుర్తుతెలియని మహిళ మృతదేహం కనిపించింది. ఈ దృశ్యాన్ని గమనించిన స్థానికులు వెంటనే సూరారం పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే సూరారం ఎస్ హెచ్ ఓ సుధీర్ కృష్ణ అక్కడకు చేరుకుని, పరిస్థితిని పరిశీలించారు. అనంతరం వారు స్థానిక పరిసర ప్రాంతాల వారిని విచారించగా, ఆ మహిళ కొంతకాలంగా భిక్షాటన చేస్తూ, కాంప్లెక్స్ వద్దే జీవనం కొనసాగిస్తున్నట్లు తెలిసింది. అనారోగ్యం కారణంగానే మృతి సంభవించి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు.



ఆ మృతురాలిని ఎవరైనా గుర్తిస్తే వెంటనే సూరారం పోలీసులను సంప్రదించాలని ఎస్ హెచ్ సుధీర్ కృష్ణ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు. 08712–663299, 99080–76799.

# గంగమ్మ దేవాలయ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

చిత్తూరు, సెప్టెంబర్ 01 ( విజన్ ఆంధ్ర ) : చిత్తూరు నగరపాలక సంస్థ 22వ వార్డు తేనబండ పరిధిలో శ్రీనివాసపురంలో గంగమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి సోమవారం ఉదయం చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ భూమి పూజ నిర్వహించారు. శాస్త్రోక్తంగా పూజలు చేశారు. ఆలయ నిర్మాణానికి తనవంతుగా రూ.లక్ష నగదును విరాళంగా గ్రామస్తులకు అందించారు. సోమవారం ఎమ్మెల్యే 22వ వార్డులో పర్యటించారు. స్థానిక మహిళలతో మాట్లాడి వారి సమస్యలు అడుగు తెలుసుకున్నారు. తేనెబండ భజనగుడి వద్ద రోడ్డు సౌకర్యం లేకపోవడంతో గత కొన్ని ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్నట్లు మహిళలు చెప్పడంతో మూడు రోజుల్లో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా తేనెబండలోని ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. స్థానిక నాయకులు ఎమ్మెల్యే వారిని పూలమాలలు, శాలువాలతో సత్కరించారు.



కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, స్థానిక నాయకులు గంగాధర్, పచ్చయప్ప, దేవ తదితరులు పాల్గొన్నారు.

# గణేశ్ నిమజ్జనోత్సవం సందర్భంగా ట్రాఫిక్ మార్పులు

## - కట్టమైసమ్మ చెరువు వద్ద భారీ వాహనాలకు ప్రత్యేక డైవర్షన్లు -ప్రజల సహకారం కోరుతున్న ట్రాఫిక్ పోలీసులు

హైదరాబాద్, ఆగస్టు 30: (విజన్ ఆంధ్ర)బీ సూరారం కట్టమైసమ్మ చెరువు (లింగం చెరువు) వద్ద గణేశ్ విగ్రహ నిమజ్జనోత్సవాల దృష్ట్యా ఆగస్టు 30 నుంచి సెప్టెంబర్ 6 వరకు సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక ట్రాఫిక్ డైవర్షన్లు అమలు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా భారీ వాహనాల రాకపోకలకు నియంత్రణలు, ప్రత్యామ్నాయ మార్గాలను సూచించారు. ముఖ్యంగా గండిమైసమ్మ నుండి జీడిమెట్ల/బాలనగర్ వైపు వచ్చే ట్రక్కులు, లారీలను బహదూర్‌పల్లి జంక్షన్ వద్ద దారి మళ్లించనున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ మార్పులు ఇలా ఉన్నాయి: గండిమైసమ్మ నుండి జీడిమెట్ల/బాలనగర్ వైపు వెళ్తున్న భారీ వాహనాలు బహదూర్‌పల్లి జంక్షన్ వద్ద ఎడమవైపు ? దులపల్లి గ్రామం (ఎన్టీఆర్ విగ్రహం) ? కుడివైపు జీడిమెట్ల ఇండస్ట్రియల్ ఏరియా ? షాపూర్ నగర్ ? బాలనగర్ వైపు. లేదా బహదూర్‌పల్లి జంక్షన్ వద్ద కుడివైపు ? బౌరంపేట్ జంక్షన్ ? స్నేక్ గార్డెన్ ? ఎడమవైపు సూరారం గ్రామం ? సూరారం జంక్షన్ ? షాపూర్ నగర్ ? బాలనగర్ వైపు మళ్లించాలని తెలిపారు. బాలనగర్/జీడిమెట్ల నుండి గండిమైసమ్మ వైపు వచ్చే భారీ వాహనాలు సూరారం గ్రామం ? స్నేక్ గార్డెన్ ? బౌరంపేట్ ? గండిమైసమ్మ దారి వినియోగించాలి తెలిపారు. ఈ మేరకు. నిషేధిత మార్గం: బహదూర్‌పల్లి నుండి సూరారం జంక్షన్ వరకు భారీ వాహనాల రాకపోకలు పూర్తిగా నిషేధించబడతాయి తెలిపారు.

అధికారుల సూచనలు:

సైబరాబాద్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ వాహనదారులు ముందుగానే తమ ప్రయాణాన్ని ప్రణాళిక చేసుకుని సూచించిన ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరించాలి తెలియజేశారు. గణేశ్ నిమజ్జనోత్సవాలు సాఫీగా సాగేందుకు ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలి" అని కోరారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలపై మరిన్ని వివరాల కోసం జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ హెల్ప్‌లైన్ 87126 63584 నంబరుకు సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు.

# రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జిల్లా పర్యటన

కడప జిల్లా,సెప్టెంబర్1( విజన్ ఆంధ్ర) : రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ మంగళవారం సెప్టెంబర్ 2 వతేదీన జిల్లాలో పర్యటించనున్నారు.సికె దిన్నె జమాలపల్లి గ్రామం నందు సెంట్రల్ స్మార్ట్ కిచెన్ ప్రారంభోత్సవంలో పాల్గొననున్నారు. అనంతరం పెండ్లిమర్రిలో గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న అనంతరం కొప్పర్తిలో ఇండస్ట్రియల్ హబ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం సి కె దీన్ని మండలంలో బుగ్గేటి పల్లి గ్రామంలో పార్టీ క్యాడర్ మీటింగ్ లో పాల్గొంటారు.

షెడ్యూల్:సెప్టెంబర్ 1 వ తేదీన సోమవారం సాయంత్రం 6:30 గంటలకు విమానంలో బేగంపేట్ ఎయిర్పోర్ట్ నుండి బయలుదేరి సాయంత్రం 7:30 గంటలకు కడప ఎయిర్పోర్ట్ కు చేరుకుంటారు. కడప ఎయిర్పోర్ట్ నుండి 7:45 కు గంటలకు రోడ్డు మార్గంలో బయలుదేరి రాత్రి 8-15 కు సి కె దీన్నే మండలం బుగ్గలేటి పల్లి విలేజ్ కి చేరుకొని అక్కడే రాత్రి బస చేస్తారు.

సెప్టెంబర్ 2 వతేదీన మంగళవారం ఉదయం 9:50 గంటలకు బుగ్గలేటిపల్లి విలేజ్ నుండి బయలుదేరి 10 గంటలకు సీకే దిన్నె మండలంలోని జమాలపల్లి విలేజ్ చేరుకుంటారు. అక్కడ 10 నుండి 10:45 గంటల వరకు సెంట్రల్ స్మార్ట్ కిచెన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. 10:45 కు జమాలపల్లి గ్రామం నుండి రోడ్డు మార్గంలో బయలుదేరి 11:15 కు పెండ్లిమర్రి విలేజ్ చేరుకొని 11:15 నుండి 12 గంటల వరకు గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం 12 గంటలకు పెండ్లిమర్రి విలేజ్ నుండి రోడ్డు మార్గంలో బయలుదేరి 12:25 కు కొప్పర్తి కి చేరుకుంటారు. మధ్యాహ్నం 12:25 నుండి 1:10 గంటల వరకు కొప్పర్తిలో ఇండస్ట్రియల్ హబ్ ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. అనంతరం 1:10 గంటలకు కొప్పర్తి విలేజ్ నుండి రోడ్డు మార్గంలో బయలుదేరి 1:30 గంటలకు బుగ్గలేటిపల్లి విలేజ్ చేరుకొని 2:00 గంటల నుండి 5:00 గంటల వరకు పార్టీ క్యాడర్ మీటింగ్ లో పాల్గొంటారు. అనంతరం సాయంత్రం 5:30 గంటలకు బుగ్గలేటి పల్లి విలేజ్ నుండి రోడ్డు మార్గంలో బయలుదేరి 6 గంటలకు కడప ఎయిర్పోర్ట్ కు చేరుకొని 6:10 గంటలకు విజయవాడ బయలుదేరి వెళ్ళనున్నారు.

# సిపిఎస్ ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన... ఐక్య ఉద్యోగుల సంఘం




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 01,( విజన్ ఆంధ్ర) తెలంగాణ రాష్ట్రంలో నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఆదిలాబాద్ జిల్లా జెఎసి చైర్మన్ సంద అశోక్ డిమాండ్ చేశారు. స్థానిక టి.యన్.జి. వో కార్యాలయం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు వందలాది మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమంలో జె ఎ సి నాయకులు మాట్లాడారు. ఈ వర్షాకాల సమావేశాల్లోనే సిపిఎస్ రద్దు చేస్తూ ప్రభుత్వం తీర్మానించాలని వారు కోరారు. తెలంగాణ రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో ప్రకటించిన హామీ మేరకు పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలులోకి తీసుకురావాలని, ఝార్ఖండ్, ఛత్తీస్గఢ్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్ ల మాదిరిగా ఓపిఎస్ ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. జేఏసీ సెక్రటరీ జనరల్ శివకుమార్ మాట్లాడుతూ కంట్రిబ్యుషనరీ పెన్షన్ స్కీం అనేది ఉద్యోగుల భవిష్యత్తును దెబ్బతీస్తోందని, జీవన భద్రతకు హాని కలిగిస్తోందని అన్నారు. వృద్ధాప్యంలో కనీస భరోసా కలిగించే ఓల్డ్ పెన్షన్ స్కీం (పాత పెన్షన్) విధానమే శాశ్వత పరిష్కారం అని తెలిపారు.

జెఎసి నాయకులు మాట్లాడుతూ సిపిఎస్ సమస్యను తక్షణమే పరిష్కరించాలని, లేకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ వర్షాకాల సమావేశాల్లోనే ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని లేనిపక్షంలో లక్షలాది మంది తరలివచ్చి హైదరాబాద్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా జేఏసీ నాయకులు కె కిష్టన్న ( టీఎస్ యుటిఎఫ్), యం శ్రీనివాస్ ( ఎస్ టి యు), నవీన్ కుమార్ ( టీఎన్జీవో జీఎస్ ) యం శ్రీనివాస్ (డిటిఎఫ్ ) ఎస్ సుదర్శన్ ( టిటియు ), పి సంజీవరెడ్డి ( టీజీఎల్ఏ ) నూర్ సింగ్ ( టి పి ఆర్ టి యు), పన్నాల సంజీవరెడ్డి (తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్), చట్ల ప్రవీణ్ కుమార్, జలందర్ రెడ్డి ( టి యు టి ఎఫ్), విజయ్ కాంబ్లె ( టీఎస్ సిపిఎస్ ఈయు ) లక్ష్మారెడ్డి ( పెన్షనర్స్ జిల్లా అధ్యక్షులు), హాస్టల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నర్సింలు, డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సర్దార్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు నర్సింలు , వ్యవసాయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రమేష్, వ్యవసాయ అధికారుల సంఘం ప్రెసిడెంట్ నగేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ స్వామి వారికి గ్రామోత్సవాలకు ఉపయోగించు నూతన 6 గొడుగులు విరాళం

కాణిపాకం, సెప్టెంబర్ 01 ( విజన్ ఆంధ్ర ) : స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కాణిపాకం శ్రీ స్వామి వారి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాల భాగంగా ఆదివారం శ్రీ స్వామి వారికి గ్రామోత్సవాలకు ఉపయోగించు నూతన 6 గొడుగులు విరాళం అందజేశారు, దాత కుమార్ స్వామి నాయుడు, చిత్తూరు కొంగ రెడ్డి పల్లె వాస్తవ్యులు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్, ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్ కోదండపాణి, వాసు, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## బంగారు పెద్ద శేష వాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శన మిచ్చిన వినాయకుడు



కాణిపాకం, సెప్టెంబర్ 01 ( విజన్ ఆంధ్ర ) : స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కాణిపాకం శ్రీ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదవ రోజున ఆదివారం రాత్రి బంగారు పెద్ద శేష వాహన సేవ సందర్భంగా శ్రీ స్వామి వారిని కాణిపాకం పురవీధుల్లో వైభవంగా గ్రామోత్సవం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్, ఏఎస్పీ రాజశేఖర్ రాజు, శేష వాహనం ఉభయదారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించిన కసాపురం దేవస్థానం ఈ.వో విజయ రాజు



కాణిపాకం, సెప్టెంబర్ 01 ( విజన్ ఆంధ్ర ) :స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కాణిపాకం శ్రీ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా కసాపురం నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి దేవస్థానం నుండి స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించిన కసాపురం దేవస్థానం ఈ.వో విజయ రాజు, స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు, శేషవస్త్రం, చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్, ఈ కార్యక్రమంలో ఏఈవోలు ఎస్ వి కృష్ణారెడ్డి, రవీంద్రబాబు, ధనంజయ, ప్రసాద్, ధనపాల్, కసాపురం ఏఈఓ వెంకటేశ్వరుడు, సూపర్డెంట్లు కోదండపాణి, వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

### గ్రామ పంచాయితీ సెక్రటరీ, ఫీల్డ్ అసిస్టెన్స్,తో మాత్రమే దామర గిద్ద మండల

# ఎన్ఆర్ఈజీఎస్ 15,విడుత సామజిక తనిఖీ నిర్వహణ?



**గ్రామాలలో దండోరా వేయకుండానే ఉపాధి అడిట్ గ్రామసభ నిర్వహణ**

**కొన్ని గ్రామాలలో పంచాయతీలో కాకుండా ప్రైవేట్ ఇంటి ముందు గ్రామసభ నిర్వహణ!?**

**4 కోట్ల 75 లక్షల 62,వేయిల 52రూపాయల మండలంలో పనులు**

**బినామీ పేర్ల మీద బిల్లులు సహా?**

**చనిపోయిన వారి పేర్ల మీద వేతనాలు వేసుకొని డబ్బులు సహా**

**అధికారుల యాక్షన్ ఏ విధంగా ఉంటదో చూడాలి**

**- నేమ్ బోర్డ్స్ లేకుండానే గ్రామాలలో పనులులి**

**ఉపాధి కూలీలు లేకుండానే కార్యాలయంలో సభ నిర్వహణ**

**ఎస్ ఆర్ డి ఎస్ రూల్స్ ను బ్రేక్ చేసిన జిల్లా డిఆర్ డి ఓ**


నారాయణపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 01,(విజన్ ఆంధ్ర) : దామర గిద్ద మండలంలోని గ్రామాల ప్రజలలు,మాజీ ప్రజాప్రతినిధులు లేకుండానే మండల మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 15 వ విడత సామజిక తనిఖీ నిర్వహించడం ఏమిటి అని మండలంలో పలువురు చర్చించుకుంటున్నారు. సోమవారం దామరగిద్ద మండల కేంద్రంలో ఎంపీడీవో సమావేశ హాల్ లో సమావేశం నిర్వహించారు. ఈ సామాజిక తనిఖీ మండల సభ జిల్లా డిఆర్ డి ఓ మొగలప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి విన్నర్ ఈజీఎస్ అంబుడ్స్మన్ నాగిరెడ్డి ఎస్ఆర్పి రాఘవులు,ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ రామకృష్ణారెడ్డి, 13 మంది డి ఆర్ పి లు హాజరయ్యారు. అంబుడ్స్ మాన్ నాగిరెడ్డిని మీది రెన్యువల్ అయ్యిందా మీరు ఎలా వచ్చారు అని డి ఆర్ డి ఓ అవమానించారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి కూలీలు లేకుండా ఈ సమావేశం జరగడాన్ని మండలంలో పలువురు చర్చించుకుంటున్నారు. 4,73,62,052 రూపాయల మండలంలో వివిధ గ్రామాలలో పనులు జరిగాయి. మండలంలోని చాలా గ్రామాలలో కూడా అడిట్ నిర్వహించిన తర్వాత గ్రామ సభ పెట్టి గ్రామ ప్రజలందరికీ ఏమేమి వర్కు లు గ్రామంలో చేశారు. ఎంత బడ్జెట్ ఇవ్వడం జరిగింది. ఖర్చు పెట్టడం జరిగింది అనే దానిపైన గ్రామస్తులకు తెలియపరచాలి. కానీ చాలా గ్రామాలలో గ్రామసభ ఎప్పుడు జరుగుతుందో? ఎక్కడ జరుగుతుందో? ఎప్పుడు జరిగిందో? అని తెలియని అయోమయంలో గ్రామాల ప్రజలు ఉన్నారు. గ్రామాలలో ప్రజలు చర్చించుకుంటున్నారు. కొన్ని గ్రామాలలో ప్రైవేటు వారి ఇంటి ముందు గ్రామసభలు నిర్వహించారని గ్రామస్తులు తెలిపారు. తూతూ మంత్రంగానే మండలంలో సామాజిక తనిఖీ నిర్వహించారని గ్రామస్తులు అనుకుంటున్నారు. జరిగిన సామాజిక అతనికి సమావేశంలో ఎంతవరకు తప్పు చేసిన అధికారుల పైన చర్యలు తీసుకుంటారు వేచి చూడాలి.



## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

చిత్తూరు, సెప్టెంబర్ 01 ( విజన్ ఆంధ్ర ) : ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పంపిణీ చేశారు. సోమవారం ఉదయం చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలో 22వ వార్డు తేనబండ, శ్రీనివాసపురం పరిధిలో లబ్ధిదారులకు పింఛను సొమ్మును అందించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పింఛన్లను ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, కమిషనర్ పి. నరసింహ ప్రసాద్, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఒక లక్ష ఒక్క రూపాయికి గణనాధుని లడ్డును దక్కించుకున్న 93 బ్లాక్ ప్రెసిడెంట్ జయకుమార్ గుప్త



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) సెప్టెంబర్ 01 : కొల్లారు..ఫేస్ ..2, కేసీఆర్ నగర్ లోని 93 బ్లాక్ వినాయకుడి లడ్డు ను ఒక లక్ష ఒక్క రూపాయికి బ్లాక్ ప్రెసిడెంట్ ఎల్లకొండ జయకుమార్ గుప్త దక్కించుకున్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 93..బ్లాక్ లో ఏర్పాటు చేసిన వినాయకుని నిమజ్జనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. మాజీ కౌన్సిలర్ భరత్ ఇతర ప్రముఖులు గణనాధున్నీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు పాండు, బాలు లు అతిధుల ను శాలువతో సత్కరించి ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేలంపాటలో గణనాధుని లడ్డును ఒక లక్ష ఒక్క రూపాయికి జయకుమార్ దక్కించుకున్నారు. కమిటీ సభ్యులు ఆయనను శాలువతో సన్మానించి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. విఘ్నేశ్వరునికి కృప ప్రతి ఒక్కరిపై ఉండాలని భారత్ తెలిపారు. గణనాధిని ఆశీర్వాదంతో లడ్డును దక్కించుకివడం తన అదృష్టమని లడ్డును కైవసం చేసుకున్న జయకుమార్ తెలియజేసారు. బ్లాక్ లోని ఇంటి యజమానులందరు తమ పూర్తి సహకారాలను అందిస్తున్నారని, వారి సహకారంతో 93..బ్లాక్ ను మరింత అభివృద్ధి చేస్తానన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, స్థానిక నేతలు, 93 బ్లాక్ ఇంటి యజమానులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజావాణి లో 84 దరఖాస్తులు

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 01, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ప్రజావాణి సందర్భంగా సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్ సలోని. ఆయా మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వచ్చిన ఫిర్యాదులను కలెక్టర్ స్వీకరించి , ఆయా శాఖలకు అప్పగిస్తూ త్వరిత గతిన పరిష్కరించాలని ఆన్నారు. ఈ సందర్భంగా 84 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు ఉన్నారు.



# వరద సహాయక చర్యలను అధికారులు పకడ్బందీగా అందించాలి -సీఎం రేవంత్ రెడ్డి

**-వరద నష్టం పై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి...**

**-సెప్టెంబర్ నెలాఖరు లోపు డిజాస్టర్ ఫండ్ యూసి సమర్పించాలి..**

**-24X7 అత్యవసర సిబ్బంది అందుబాటులో ఉండాలి..**

**-భారీ వర్షాలు , వరద సహాయం పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం...**

వరంగల్, హన్మకొండ జిల్లాల బ్యూరో చీఫ్ 01 సెప్టెంబర్ (విజన్ ఆంధ్ర) : వరద సహాయక చర్యలను అధికారులు పకడ్బందీగా అందించాలి సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం భారీ వర్షాలు , వరద సహాయం పై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తం కుమార్ రెడ్డి, సీతక్క కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు వివేక్ వెంకట్ స్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, గోదావరి, కృష్ణా బేసిన్ పరిధిలో భారీ వరదల కారణంగా దెబ్బతిన్న కాల్వలు, చెరువులు, కుంటల వివరాలు సేకరించాలని, వీటి మరమ్మత్తు , పునరుద్ధరణకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వరదల వల్ల మరమ్మతులకు గురైన పంచాయతీ రోడ్లు, రోడ్లు భవనాల శాఖ రోడ్లు డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధుల క్రింద పునరుద్ధరణకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. విపత్తుల కారణంగా జరిగిన మానవ ప్రాణ నష్టం, పశువుల ప్రాణ నష్టం కు అందించే పరిహారం సైతం డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధులు వినియోగించాలని సీఎం అధికారులకు తెలిపారు.

వరదల సహాయం కోసం కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్న నేపథ్యంలో డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధులు రాష్ట్రం వద్ద అందుబాటులో ఉన్నాయని చెబుతున్నారని, గత వరదల సమయంలో వినియోగించిన నిధులను పూర్తి స్థాయిలో డిజాస్టర్ మేనేజ్మెంట్ క్రింద జమ చేసి కేంద్రం నుంచి మరింత సహాయం రాష్ట్రానికి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, సెప్టెంబర్ నెలాఖరు వరకు డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధులు యూసీ లను సమర్పించాలని సీఎం ఆదేశించారు. గతంలో వరదల సమయంలో పాడైన రోడ్ల మరమ్మత్తు పనుల కు ఖర్చు చేసిన నిధులు డిజాస్టర్ మేనేజ్మెంట్ కింద నమోదు చేస్తూ వివరాలు అందించాలని సీఎం జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

ఆగస్టు నెలలో కురిసిన వర్షాల కారణంగా రాష్ట్రంలో దాదాపు రెండు లక్షల ఎకరాల పంట నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా లభించిందని, వీటికి పరిహారం అందించేందుకు ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. ఆగస్టు నెలలో కురిసిన వరదల కారణంగా తెలంగాణ రాష్ట్రంలో 732 కోట్ల విలువ గల 1009 కిలో మీటర్ల ఆర్%డ%బీ రోడ్లు, జాతీయ రహదారులు, 374 కోట్ల విలువగల 577కే ఎం ల పంచాయతీరాజ్ రోడ్లు, 32 కోట్ల 73 లక్షల విలువ గల విద్యుత్ శాఖ పరికరాలు, 8.95 కోట్ల విలువ గల మిషన్ భగీరథ పైప్ లైన్ లు దెబ్బతిన్నాయని అన్నారు. సెప్టెంబర్ 2 నుంచి 6 వరకు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచనల మేరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, వరద సహాయక చర్యలు పకడ్బందీగా చేపట్టాలని సీఎం కలెక్టర్లను ఆదేశించారు. వరద సహాయక చర్యలకు కలెక్టర్లకు అవసరమైన నిధులను ప్రభుత్వం విడుదల చేస్తుందని, డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సీఎం ఆదేశించారు.

లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అక్కడ వారికి అవసరమైన వైద్యం ఆహారం ఇతర ఏర్పాట్లు చేయాలని అన్నారు. వరదల నేపథ్యంలో విద్యుత్ పునరుద్ధరణ యుద్ధ ప్రాతిపదికన జరిగేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, విద్యుత్తు స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్, ఇతర పరికరాలు ఫీల్డ్ లో సిద్ధం పెట్టుకోవాలని, విద్యుత్ సిబ్బంది సెలవులు రద్దు చేయాలని, మొబైల్ ట్రాన్స్ ఫార్మర్ లు సన్నద్ధం చేయాలని, ప్రజలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని అన్నారు. వరదల గురించి ప్రజలకు సామాజిక మాధ్యమాల్లో, ఎఫ్.ఎం రేడియో , వివిధ మాధ్యమాల ద్వారా ముందస్తు సమాచారం అందించాలని అన్నారు. ఉధృతంగా ప్రవహించే వాగులు, నీటి వనరుల సమాచారం తెలుసుకొని, వాటికి సమీపంలో ఉన్న రోడ్లు వంతెనల పై రాకపోకలను నిలిపివేయాలని, దీని కోసం స్థానిక పోలీస్ అధికారుల సహకారం తీసుకోవాలని అన్నారు. ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ, ఆగస్టు 26 నుంచి 28 తేదీలలో భారీ వర్షాలు మన రాష్ట్రంలో కురిసాయని ముఖ్యంగా మెదక్, కామారెడ్డి, సిరిసిల్ల, నిర్మల్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురువడంతో ప్రాథమిక అంచనా ప్రకారం 4124 కోట్ల రూపాయల ఆస్తి నష్టం సంభవించిందని అన్నారు. జాతీయ రహదారి 44 కు చాలా చోట్ల పెద్ద డ్యామేజీ జరిగిందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ భాజ్ పాయ్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తి దేవస్థానం నుండి స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించిన శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

కాణిపాకం, సెప్టెంబర్ 01 ( విజన్ ఆంధ్ర ) : స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం కాణిపాకం శ్రీ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం శ్రీకాళహస్తి నుండి స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించిన శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు, పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ మరియు దేవస్థానం ఈ.వో బాపిరెడ్డి, స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రం, చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్, ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి దేవస్థానం డీఈవో ఎన్.ఆర్ కృష్ణారెడ్డి, ఏఈవోలు రవీంద్ర బాబు, ధనంజయ, ధనపాల్, సూపర్డెంట్లు కోదండపాణి, వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు, బాలాజీ నాయుడు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాల్లో భాగంగా శ్రీరామ కాలనీలో అన్నదానం.

నిజామాబాదు, సెప్టెంబర్01:(విజన్ ఆంధ్ర) : గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీరామ కాలనీ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సత్యనారాయణ వ్రతం నిర్వహించి,అన్నదాన ప్రసాదం భక్తులకు పెద్ద ఎత్తున అందించారు.గత 20 సంవత్సరాలుగా కొనసాగుతున్న గణేష్ ఉత్సవాలను అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో కమిటీ వారు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్,ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరావత్రి రాజశేఖర్, పలువురు ముఖ్యులు హాజరైనారు. సుమారు 2 పైగా భక్తులు అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ కాలనీ కమిటీ అధ్యక్షుడు అమర యాదగిరి గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎలిసేల గంగాధర్, కోశాధికారి చిన్నారెడ్డి, కమిటీ సభ్యులు నారా గౌడ్, భాస్కర్, కరాటే భోజన్న, శ్రీనివాస్, కాలనీవాసులు ఉన్నారు.

# బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు పట్ల కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

**కంది శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సేవాభవన్ నుండి ర్యాలీ**

**కాంగ్రెస్ ప్రముఖుల ఫ్లెక్సీలకు పాలాభిషేకం**

**ఇది చారిత్రాత్మక నిర్ణయమన్న కంది శ్రీనివాస రెడ్డి**

**బీసీలకు తగిన సత్కారమని వెల్లడి**

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 01,( విజన్ ఆంధ్ర) అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఏకగ్రీవ ఆమోదం పట్ల ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఏఐసీసీ టీపీసీసీ ఆదేశాల మేరకు సంబరాలు నిర్వహించారు. ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి కంది శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాసేవ భవన్ నుంచి సోమవారం పెద్ద ఎత్తున హాజరైన కాంగ్రెస్ శ్రేణులతో ర్యాలీ నిర్వహించారు. రేవంత్ రెడ్డికి ప్రభుత్వానికి మద్దతుగా పెద్దపెట్టున నినాదాలు చేశారు .బాణసంచా కాల్చి స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. బీసీ నేతలందరు ప్రభుత్వానికి సీయం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ ప్రముఖుల ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు . బిల్లు ఏకగ్రీవ ఆమోదం పొందడం పట్ల బీసీలందరూ ఎంతో గర్విస్తున్నారని అసెంబ్లీ ఇంచార్జ్ కంది శ్రీనివాసరెడ్డి అన్నారు. ఇది చారిత్రాత్మక నిర్ణయం అన్నారు.. ఒక ఓసి ముఖ్యమంత్రి అయి ఉండి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయటాన్ని ఆయన స్వాగతించారు. ఇది బీసీ లందరికీ గర్వకారణం అన్నారు.





స్పెషల్ ఆర్డినెన్స్ ద్వారా ఖచ్చితంగా స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలై తీరుతుందన్నారు. ఆరు నూరైనా బీసీ బిడ్డలందరికీ న్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు సరైన న్యాయం చేసిందన్నారు .42 శాతం రిజర్వేషన్ తో సత్కరించిందన్నారు. ఈ బిల్లు పట్ల కేవలం బీసీలు మాత్రమే కాకుండా ప్రజలందరూ కూడా హర్షిస్తున్నారన్నారు. బిజెపి బీఆర్ఎస్ లు బీసీలను కేవలం ఓటు బ్యాంకు గానే చూశాయని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం వాళ్లకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి సరైన న్యాయం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రజా సమస్యలపై శాశ్వత పరిష్కారం చూపాలి

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 01,( విజన్ ఆంధ్ర) : ప్రజా సమస్యల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ వచ్చిన ప్రతి ఒక్క ఫిర్యాదును స్వీకరిస్తూ ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించే దిశగా కృషి చేయాలని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు. సోమవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నందు గ్రీవెన్స్ దే కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ కి, జిల్లా నలుమూలల నుండి ఫిర్యాదుదారులు పెద్ద ఎత్తున తరలివచ్చి నేరుగా పోలీసు ముఖ్య అధికారికి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలిచ్చి ప్రజా సమస్యలనకు సిబ్బందిని కేటాయించి త్వరితగతిన సమస్యల పరిష్కరించే దిశగా కృషి చేయాలని సూచించారు. ప్రజా సమస్యలను విన్నవించిన ఫిర్యాదులలో భూ సమస్యలు, ఫోర్జరీ సమస్యలు, కుటుంబ కలహాల సమస్యలు, భార్యాభర్తల మధ్య గొడవ, తండ్రి కొడుకుల సమస్యలు, కేసుల పురోగతి, కేసుల దర్యాప్తు తదుపరివాటిపై సమస్యలను జిల్లా పోలీసు ముఖ్య అధికారికి నేరుగా ఫిర్యాదులను అందించి



సమస్యలను విన్నవించుకున్నారు. ఈరోజు దాదాపు 23 మంది ఫిర్యాదుదారులు జిల్లా నలుమూలల నుండి తమ సమస్యలను తెలియజేయడం జరిగింది. సుదూర ప్రాంతాల వారు మరియు జిల్లా ఎస్పీకి నేరుగా సమాచారం అందించాలనుకునే వారు నేరుగా వాట్సప్ ద్వారా తమ సందేశాన్ని 8712659973 నెంబర్ కు తెలియజేయాలని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో సిసి కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, సిబ్బంది వామన్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనం పై సమీక్ష

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 01 ,( విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లాలో వినాయక చవితి ఉత్సవ శాంతియుత కమిటీ సమావేశం వినాయక నిమజ్జనం పై పీస్ కమిటీ సభ్యులు, సంబధిత జిల్లా అధికారులతో సోమవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ లు కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ లు మాట్లాడుతూ ఈ నెల 4, 6 తేదీలలో 9వ రోజు, 11వ రోజు నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా సంబంధిత శాఖలన్నీ సమగ్ర సమన్వయంతో ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులు ఆదేశించారు.

బాధ్యతాయుత ఏర్పాట్లు: నిమజ్జన కార్యక్రమంలో ఎక్కడా అవాంచనీయ సంఘటనలు జరగకుండా, పూర్తి జాగ్రత్తలు, భద్రతా చర్యలు, అవసరమైన ఏర్పాట్లు పాటించాలని సూచించారు. కార్యక్రమం పూర్తయ్యేంతవరకూ అధికారులంతా హై అలర్ట్ లో ఉండాలని తెలిపారు.

మున్సిపల్, పంచాయితీ, ఆర్ అండ్ బి, ఎక్సైజ్, విద్యుత్ శాఖలు %-% సంబంధిత మరమ్మత్తు పనులు, రహదారులపై గుంతలు పూడ్చడం, వాటర్ , విద్యుత్ సదుపాయాలు పర్యవేక్షించడం., మండపాల వద్ద ప్రత్యేక శ్రద్ధ, శుభ్రత, భద్రతా చర్యలపై కంట్రోల్.

ఏర్పాట్లు పకడ్బందీగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఎక్సైజ్ శాఖ 9 వ, 11వ రోజులలో బెల్ట్ షాపులు పూర్తిగా మూసివేయాలని ఎక్కడా కూడా బెల్ట్ షాపులు తెరవకుండా, ఎక్సైజ్ అధికారులు పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.

భద్రతా ఏర్పాట్లు క్రేన్లు, గజ ఈతగాళ్లు, అవసరమైతే ఎన్డిసి టీమ్, అపర్ మిత్ర టీమ్ లను రంగంలోకి దించేందుకు సిద్ధంగా ఉంచాలని సూచించారు. క్రేన్ ఆపరేటర్లకు ముందుగానే హెల్త్ చెకప్ చేయించాలని, వారి లిస్టును అధికారులకు సమర్పించాలని, షిఫ్ట్ వారీగా ఆర్డర్లు జారీ





చేయాలని తెలిపారు. ఆల్టర్నేట్ డ్రైవర్లను కూడా సిద్ధంగా ఉంచాలని సూచించారు.

మొబైల్ టీమ్ చర్యలు: అన్ని మండపాల వద్ద మొబైల్ టీమ్ తిరుగుతూ పర్యవేక్షణ జరుపుతుందని తెలిపారు.

ప్రత్యేకించి జిల్లా ప్రజలు, భక్తులు శాంతియుతంగా సహకరించాలని, అధికారులతో కలిసి

సహకరించాలని కోరారు. అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో సమన్వయం తో పనిచేసి ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం ప్రక్రియ విజయవంతం చేయాలనీ అన్నారు. ఈ సందర్భంగా , ఉత్సవాల నిర్వహణకు జిల్లా యంత్రాంగం తరఫున పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని, రోడ్ల మరమ్మతులు, శోభాయాత్రకు అడ్డంకిగా ఉండే చెట్ల కొమ్మలను తొలగించడం జరుగుతుందని, భద్రతాపరమైన చర్యలకు జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందనీ అన్నారు

వినాయక నిమజ్జనోత్సవం సందర్భంగా ప్రమాదాలు జరుగకుండా ఉండేందుకు విగ్రహాలు నిమజ్జనం చేసే ప్రక్రియను ఆద్యంతం అధికారులు పర్యవేక్షణ జరపాలని, గజ ఈతగాళ్ల ను అందుబాటులో ఉంచుతూ క్రేన్, లైటింగ్ వ్యవస్థ, అత్యవసర వైద్యం, అంబులెన్స్, తాగునీరు, బారికేడ్స్ , ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, టాయిలెట్స్, పారిశుధ్యం వంటి చర్యలు ప్రణాళికాబద్దంగా చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విగ్రహాల ఊరేగింపు సమయంలో శోభాయాత్రలో పాల్గొనే వాహనాల్లో ఎటువంటి యాంత్రిక సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని, నిమజ్జన యాత్ర కొనసాగే ప్రాంతాలలో రోడ్లకు ఇరువైపులా కిందికి వేలాడే కరెంటు తీగలు, వంగి ఉన్న చెట్ల కొమ్మలు వంటివి ఏవైనా అడ్డంకులు ఉంటే వాటిని తొలగించాలని, ప్యాచ్ వర్క్ చేపట్టి రోడ్లపై ఏర్పడిన గుంతలను మూసివేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. చెరువులు, పరీవాహక ప్రాంతాల వద్ద సరిపడా సంఖ్యలో క్రేన్ లను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గణేష్ ఉత్సవాలు సందర్భంగా మద్యం విక్రయాలు జరుగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులకు సూచించారు.

ప్రజలు ఎలాంటి అపోహలు, వదంతులను నమ్మకూడదని, ఎక్కడైనా ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే పోలీసుల దృష్టికి తేవాలని, ప్రతి ఒక్కరు సంయమనం పాటిస్తూ ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని ఎస్పీ సూచించారు. గణేష్ వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు అందరి సమన్వయం తో విజయవంతం చేయాలని , ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో, డీఎస్పీ జీవన్ రెడ్డి, ట్రైనీ కలెక్టర్ సలోని, ఆర్డీఓ స్రవంతి, జిల్లా అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ లో బిఆర్ఎస్ పార్టీ లేకుండా చేయడానికి కాంగ్రెస్ కుట్ర

**కాళేశ్వరం పై సిబిఐ కి అప్పగించడం తో బిజెపి కాంగ్రెస్ ఒకటైనారు**

**నేడు శాంతియుతంగా ఆందోళన**

**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్**



మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 01,(విజన్ ఆంధ్ర): తెలంగాణ లో ఉద్యమ పార్టీ బిఆర్ఎస్ ను లేకుండా చేయడానికి కేంద్రంలోని బిజెపి,రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీలు ఒకటైనారనీ భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. సోమవారం మంచిర్యాల పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో రాహుల్ గాంధీ సిబిఐ,ఈడి,ఐటి లాంటివి ప్రదానమంత్రి మోడీ జేబు సంస్థలు అని అన్నారని,మొన్నటికి మొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం అదే వ్యాఖ్యలు చేసి,ఇప్పుడు అదే కాళేశ్వరం ప్రాజెక్ట్ సిబిఐ కి అప్పగించడం పట్ల బిజెపి కాంగ్రెస్ జాతీయ పార్టీలు రెండూ ఒకటైనవనీ తెలిసి పోయిందని అన్నారు. ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు అక్కడి రాష్ట్రంలో ప్రాజెక్టులు కావాలని,తెలంగాణ లో మాత్రం ప్రాజెక్టులు అవసరం లేదా అని ప్రశ్నించారు.తెలంగాణ లో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం తప్పిదం అయితే ఆనాడు మహారాష్ట్ర ముఖ్యమంత్రి పడనీవీస్ ఎందుకు ప్రారంభానికి వచ్చారని పేర్కొన్నారు.కేవలం కేసీఆర్,హరీష్ రావు ల పై తప్పుడు కేసులు నమోదు చేయాలని కుట్ర చేస్తున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ది కోసం కాళేశ్వరం ప్రాజెక్టు ను సిబిఐ కి అప్పగించే విధంగా డ్రామా ఆడుతున్నారన్నారు.రాష్ట్రం పై కాంగ్రెస్ కు ప్రేమ ఉంటే యూరియా కొరత ఎందుకు ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు ఏళ్ల లో ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని విమర్శించారు. 420 హామీలు అమలు చేయకుండా ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారన్నారు.తెలంగాణ లో ప్రజల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించడం తప్పా అని ప్రశ్నించారు. ఈ ప్రాజెక్ట్ వల్ల రాష్ట్రంలో లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు.కాళేశ్వరం ప్రాజెక్టు ఖర్చు రూ 93 వేల కోట్ల రూపాయలు ఐతే కాంగ్రెస్ పార్టీ మాత్రం లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేశారనీ ఆరోపణలు చేయడం సరికాదన్నారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు మాట్లాడుతూ ఘోష కమిషన్ రిపోర్టును చెత్త బుట్ట లో వేశారని అన్నారు.ముమ్మందు కాంగ్రెస్ పార్టీ కి ప్రజలు కర్రు కాల్చి వాత పెడతారనీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్ర లను తిప్పి కోడతామని హెచ్చరించారు.కెసిఆర్ నాయకత్వాన్ని బలపరుస్థామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నేడు రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా జిల్లా కేంద్రంలో శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందని అన్నారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు రాజా రమేష్,పెంట రాజయ్య,సురేందర్ రావు,అత్తి సరోజ,గాదె సత్యం తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో బీసీలకు 42% శాతం రిజర్వేషన్ల ఆమోదం...

## బీసీల విజయం తెల్ల హరికృష్ణ



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) సెప్టెంబర్ 01: దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా బీసీలకు 42% శాతం రిజర్వేషన్ కల్పించినా రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బీసీ సంఘం రాష్ట్ర నాయకులు జర్నలిస్టు హరికృష్ణ మాట్లాడుతూ దేశ చరిత్రలో తొలిసారిగా పార్టీలకు అతీతంగా 42% శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు ఆర్డినెన్స్ శాసనసభలో తీర్మానం చేసి గవర్నర్ కు పంపినందుకు హర్షం వ్యక్తం చేస్తున్నాము. అలాగే కేంద్రంలో బిల్లు ఆమోదించే వరకు ఏ పార్టీలు కూడా రాజకీయాలు చేయెుద్దని బీసీలకు మద్దతుగా అన్ని పార్టీలు నిలవాలన్నారు. 42% బీసీ బిల్లుకు ఆమోదం తెలిపినటువంటి టిఆర్ఎస్ పార్టీకి, బిజెపి పార్టీకి, సిపిఐ పార్టీకి, ఎంఐఎం పార్టీ అందరికీ బీసీల తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నామని తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ అన్నారు.

# కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్..?

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 29 (విజన్ ఆంధ్ర): కేంద్ర ప్రభుత్వం దేశంలోని ఆరు సంవత్సరాల లోపు ఉన్న చిన్న పిల్లలు గర్భిణీలు బాలింతలు పౌష్టికాహారం లోపంతో ఎట్టి పరిస్థితుల్లోనూ బలహీనులు కాకూడదని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం పథకానికి శ్రీకారం చుట్టింది. ఈ పథకం ద్వారా కోడిగుడ్లు చిక్కి పాలు వివిధ రకాల పౌష్టికాహారంతో కోట్లాది రూపాయలను వెచ్చించి ఎంతో భార వ్యయం అయినప్పటికీ ఈ పథకం ద్వారా దారిద్రరేకకు దిగువనున్న ప్రతి ఒక్కరు లబ్ధి పొందాలని ఉద్దేశంతో ప్రభుత్వం అడుగులు ముందుకు వేసింది. అయితే ఈ పథకం ఎంతో ఆశయంతో ప్రారంభించినప్పటికీ అధికారుల వైఫల్యం ద్వారా చిన్నపిల్లలు బాలింతలు గర్భిణీలకు అందాల్సిన పౌష్టికాహారం సరైన రీతిలో అందడం లేదని సరఫరా చేస్తున్న గోలి సైజ్ తో పాటు కోడిగుడ్లు కుళ్ళిపోయి చెడిపోయి దుర్వాసన వస్తున్నప్పటికీ అటువైపు సంబంధిత అధికారులు కన్నెత్తి కూడా చూడడం లేదని అపవాదు లేకపోలేదు. కోడిగుడ్లను నెలలో రెండుసార్లు అంగన్వాడి సెంటర్లకు గుత్తేదారుడు సరఫరా చేయాల్సి ఉంది. అయితే రవాణా ఖర్చులను తగ్గించుకోవాలని ఉద్దేశంతో గుత్తేదారుడు నెలకు సరిపడా కోడిగుడ్లు ఒకేసారి ఆయా అంగన్వాడి సెంటర్లలో నిలువ ఉంచడం వల్ల గుడ్లు చెడిపోయి దుర్వాసన వస్తున్నట్లు ఆయా అంగన్వాడి సెంటర్ల ద్వారా తెలిసింది. అంతేకాకుండా సరఫరా చేసే కోడిగుడ్లు ప్రభుత్వం నియమించిన సైజును కాకుండా అతి చిన్న సైజు గల కోడిగుడ్లు సరిపడా చేసి మమ అనిపించేస్తున్నారని సమాచారం. ఈ కోడిగుడ్లు చిక్కిలా నాణ్యతలను పరిశీలించాల్సిన జిల్లా, ప్రాజెక్టు అధికారులు ఏమాత్రం పట్టించుకోలేదని తెలుస్తోంది. మరి ఎందుకు నాణ్యతను పరిశీలించలేకపోతున్నారు సంబంధిత అధికారులకే తెలియాలి. జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ పలుమార్లు వీడియో కాన్ఫరెన్స్, మీటింగులు ద్వారా సరుకుల నాణ్యతను పరిశీలించాలని పదేపదే ఆదేశించినప్పటికీ అనంతపురం జిల్లా అధికారులు మాత్రం కలెక్టర్ ఆదేశాలు పెడిచెవిన పెట్టారని తెలుస్తోంది. మరి అనంతపురం జిల్లా పౌష్టికాహారం నాణ్యత పై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సంబంధిత జిల్లా అధికారులపై కలెక్టర్ వినోద్ కుమార్ ఏ విధంగా చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

# పిటిఐ ల సభ్య సమావేశం



అనంతపురం సెప్టెంబర్ 1 (విజన్ ఆంధ్ర): జిల్లాలోని సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఆర్ట్, వర్క్ హెల్త్ ఫిజికల్ ఎడ్యుకేషన్ నేత సంగీతము మరియు నృత్యం వంటి వివిధ భాగాలలో ని పార్ట్ టైం ట్రక్కర్ల సమావేశం స్థానిక ఆర్ట్స్ కళాశాలలో ఘనంగా జరిగింది. సందర్భంగా జిల్లా నేతలు మాట్లాడుతూ హాఫ్ డే సమస్యలతో పాటు ఇతరత్రా సమస్యలను వెంటనే పరిష్కరించాలనే డిమాండ్లను సమావేశంలో చర్చించడం జరిగిందన్నారు. ప్రస్తుతం పని చేస్తున్న హాఫ్ డేకు అనుగుణంగా ఫుల్ డే అంతా పి టి ఐల ద్వారా అనధికారికంగా విధులు చేయించుకుంటున్నారని నాయకులు మండిపడ్డారు. ఇకమీదట నిబంధనల ప్రకారమే ఆఫ్ డే విధులకు మాత్రమే వెళతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సాజిద్ భాష గురుస్వామి గౌతమి మృతుల ఓబులేసు లను నూతనంగా కార్యవర్గంలోకి తీసుకున్నట్లు కమిటీ నిర్ణయించింది.

# నిజాంసాగర్ ప్రాజెక్టు సందర్శించిన పోచారం

బాన్సువాడ సెప్టెంబరు 1 (విజన్ ఆంధ్ర). నిజాంసాగర్ ప్రాజెక్టును సోమవారం తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ సలహాదారు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. నిజాంసాగర్ ప్రాజెక్టు ను పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు. నిజాంసాగర్ ప్రాజెక్టులోకి పోచారం, ఘనపూర్ ల నుండి భారీగా వరద నీరు రావడం తో నిజాంసాగర్ గేట్లు ఎత్తి నీరు మంజీరా నదిలో కి వదలడం తో నిజాంసాగర్ ప్రాజెక్టు వద్దకు చేరుకుని ప్రాజెక్టును, గేట్లను, కాలువలను స్థానిక బాన్సువాడ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారుల తో కలిసి పరిశీలించిన పోచారం. ఈ సందర్భంగా ప్రాజెక్టు లో కి భారీగా వరద నీరు వచ్చిన నేపథ్యం లో ప్రాజెక్టు ఇంజనీర్ల తో ప్రాజెక్టు సంబంధించిన రక్షణ చర్యలను అడిగి తెలుసుకున్నారు, ప్రాజెక్టు పటిష్టంగా ఉందని ఎటువంటి ఇబ్బంది లేదని ఇంజనీర్లు తెలిపారు, దానితో పోచారం సంతృప్తి వ్యక్తం చేశారు. దేవుడు దయ వలన ఈ సంవత్సరం కూడా నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తి స్థాయి నిండినది, వానాకాలం, యసంగి పంటలకు ఇబ్బంది లేకుండా సాగు నీరు అందించవచ్చు. రైతులు సాగునీటిని సక్రమంగా వినియోగించుకోవాలని తెలిపారు. ప్రపంచం లో నే మొట్ట మొదటి భారీ నీటిపారుదల ప్రాజెక్టు నిజాంసాగర్ ప్రాజెక్టు భారీ వర్షాలు, వరదలు వచ్చిన ప్రాజెక్టు పటిష్టంగా, సురక్షితంగా ఉందని తెలిపారు. రాబోయే రెండు మూడు రోజుల్లో

**ప్రాజెక్టు ప్రతిష్టంగా ఉండడం తో సంతృప్తి వ్యక్తం చేసిన పోచారం....**

**రాబోయే రెండు, మూడు రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది అని తెలిపారు....**

**ప్రపంచంలోనే మొట్టమొదటి భారీ నీటి పారుదల ప్రాజెక్టు నిజాంసాగర్ ప్రాజెక్టు....**

**దేవుని దయవలన నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నిండడం సంతోషదాయకం.....**



భారి వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, మంజీరా నది లోకి పెద్ద ఎత్తున నీటిని విడుదల చేసే క్రమం లో మంజీరా నది పరివాహక గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన స్పందించని ఆర్ఐఓ

అనంతపురం విద్య సెప్టెంబర్ 1 (విజన్ ఆంధ్ర): అనంతపురం జిల్లా సర్వాధికారి అయినటువంటి కలెక్టర్ కు ఓ అర్జీదారుడు శ్రీ విజన్ జూనియర్ బాలుర కాలేజ్ కు ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా కళాశాలను నడుపుతున్నారని ప్రతి సోమవారం నిర్వహించే ఫిర్యాదుల దినోత్సవం కార్యక్రమంలో రెండుసార్లు ఆ కళాశాలపై ఫిర్యాదు చేసినప్పటికీ సంబంధిత అధికారి కలెక్టర్ ఆదేశాలను సైతం ధిక్కరిస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అర్జీదారుడు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ప్రైవేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవలసిన అధికారి ఈ రకంగా బాధ్యత లేకుండా పనిచేయడం పలు అనుమానాలకు తావిస్తుందని తెలుస్తోంది. మరి సంబంధిత అధికారికి ఆ ప్రైవేట్ కళాశాలపై ఎందుకు అంత ఇష్టమో వారికే తెలియాలి. జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ విధుల, ఫిర్యాదుల పై నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్న అధికారిపై పట్టణ చీరలు తీసుకోవాలని ఆ అధికారులని తప్పించాలని అచ్చిదారుడు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అనుమతులు లేని ప్రైవేట్ కళాశాలపై ఏవిధంగా చర్యలు తీసుకుంటారు వేచి చూడాలి.

